# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 11, అక్టోబర్ 2023 16 పేజీలు




## నిబంధనల మేరకు పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో...




2 లో..

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో
# కొనసాగుతున్న తనిఖీలు

- కోడ్‌పై దృష్టి సారించిన యంత్రాంగం
- తొలగించిన హోర్డింగ్‌లు, ప్లెక్సీలు
- పటిష్టంగా అమలు చేస్తున్న ఎన్నికల నియమావళి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో ఎన్నికల యంత్రాంగం కోడ్ అమలుపై దృష్టి సారించింది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ యంత్రాంగం రంగంలోకి దిగింది. గ్రామాల్లో, పట్టణాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. ఎలాంటి పత్రాలు లేకుండా డబ్బులు తీసుకెళ్తూ పట్టుబడితే వెంటనే సీజ్ చేస్తున్నారు. రూ.50 వేలు పై చిలుకు పైకాన్ని తీసుకెళ్తూ పట్టుబడితే అందుకు సంబంధించిన ఆధారాలు , పత్రాలను తప్పనిసరిగా చూపించాలి.




2 లో..

# సింగరేణిలో ఎన్నికలు జరిగేనా?

### నేడు హైకోర్టు తుది తీర్పు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరుగుతాయా అనే అనుమానాలు కార్మిక వర్గాలలో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్డ్ ప్రకారం మంగళవారం వారు నామినేషన్ల ప్రక్రియ అయిపోయింది. నామినేషన్ల పరిశీలన కూడా జరిగింది. కార్మిక సంఘాలకు గుర్తులు కూడా కేటాయించారు. అయితే గడిచిన మూడు రోజుల క్రితం ఎన్నికల నిర్వహణ కోసం యాజమాన్యం సహకరించడం లేదని కార్మిక శాఖ అధికారులు కోర్టును ఆశ్రయించారు.

# ఎక్లాస్‌పూర్‌లో విషాదం

### కౌలు రైతు యువ దంపతుల ఆత్మహత్య



2 లో..

మంథని రూరల్ - ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ మూలంగా కౌలుకు తీసుకున్న 2ఎకరాల పత్తి, 3 ఎకరాల వరి పంట నీటమునిగి పంట తీవ్రంగా నష్టపోగా చేసిన అప్పులు తీర్చేలేక పురుగుల మందు తాగి కౌలు రైతు యువదంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో జరిగింది.

# ఈ - సువిధ మొబైల్ యాప్ ద్వారా అనుమతులు, నామినేషన్ సులువు



2 లో..

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఎన్నికలలో అనుమతులు, నామినేషన్ ప్రక్రియను సులభతరం చేసే విధంగా ఈ-సువిధ యాప్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో

# కొనసాగుతున్న తనిఖీలు

మొదటి పేజీ తురువాయి..

లేని పక్షంలో ఇబ్బందులు పడక తప్పదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 9 మధ్యాహ్నం తరువాత నుంచి తనిఖీలు ముమ్మరం చేశారు. బంగారంతో పాటు ఇతర విలువైన వస్తువులను అక్రమంగా తరలించినా ఆధారాలు లేకపోతే కేసుల పాలుకాక తప్పదు. ఎన్నికల యంత్రాంగం కోడ్‌ను పటిష్టంగా అమలు చేసేందుకు అన్ని రాకల చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు, ప్లెక్సిలను తొలగించారు. గోడల మీద రాజకీయ పార్టీల నాయకుల పేర్లతో రాసిన రాతలను చెడిపెలో భాగంగా సున్నాలు వేస్తున్నారు. బెల్ట్‌షాపులపై నిఘా కూడా ఉంచారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు పటిష్టం చేశారు. పోలింగ్ పూర్తయ్యేవరకు అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా, మండల , గ్రామాల స్థాయిల్లో తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ఏప జిల్లాల్లో ఎన్ని పోలింగ్‌కేంద్రాలు, ఓటర్లు ఉన్నారో నియమించిన పోలింగ్‌సిబ్బంది వివరాలను తెలియచేశారు. దీంతో జిల్లా, మండల, గ్రామాల స్థాయిల్లో అధికారులు అలర్ట్ అయ్యారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో పట్టణాల్లో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను, ప్లెక్సిలను తొలగిస్తూ వాల్‌పెయింట్ చేస్తున్నారు. జరగబోయే ఎన్నికల్లో బ్యాలెట్లు పత్రాలపై గుర్తుతో పాటు పోటీ చేసే అభ్యర్థుల ఫోటోలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. అదే విధంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై కూడా గుర్తులు, అభ్యర్థుల ఫోటోలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. 80 సంవత్సరాలు వయస్సు పైబడిన వృద్ధులు, వికలాంగులకు ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించారు. 80 సంవత్సరాలు పైబడిన వృద్ధ ఓటర్లు వికలాంగుల ఓటర్ల వివరాలను కూడా అధికారులు సిద్ధం చేశారు. ముందుగా వారు ఫాంను పూర్తి చేసి ఎన్నికల అధికారులకు అందచేస్తే పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పిస్తారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సమయంలో ప్రభుత్వ అధికారిక వాహనాలు మాత్రమే ఉపయోగించాలని ప్రైవేట్ వాహనాలను ఉపయోగించవద్దన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ముఖ్యమంత్రి , మంత్రులు ఫోటోలను వెంటనే తొలగించాలని సూచించారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిలిచిపోవడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఇక పార్టీ ప్రచార కార్యక్రమాల్లో మునిగారు. పార్టీ సమావేశాలు నిర్వహించిన ర్యాలీలు చేపట్టినా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. లేని పక్షంలో అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు ఎన్నికల యంత్రాంగం సిద్దంగా ఉంది. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 15న హైద్రాబాద్‌లో పార్టీ అభ్యర్థులు,మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించనున్నారు. సదరు సమావేశంలో అభ్యర్థులందరికీ బిఫాంలను అందచేసి ఎన్నికల్లో ప్రచార హోరును పెంచే విధంగా దిశానిర్దేశం చేయనున్నారు. ఈ నెల 16 నుంచి ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగసభలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది. వామపక్షాలకు కాంగ్రెస్‌తో నేటికీ పొత్తు విషయంలో స్పష్టత రాకపోవడంతో వామపక్షాలు ఒంటరిగానే పోటీ చేసేందకు సమాయత్తమవుతున్నాయి. బిజెపి వరుస బహిరంగసభల్లో నిమగ్నమైంది. సభలు పూర్తవ్వగానే అభ్యర్థులను బిజెపి అధిష్టానం ప్రకటించనుంది. కాగా ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డులను ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలకు చేరవవుతుంది. మరోవైపు ఈ నెల 15 నుంచి బస్సు యాత్రను ప్రారంభించనుంది. ఈ మేరకు కాంగ్రెస్ అగ్ర నాయకులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ప్రియాంకగాంధీ రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే ఈ బస్సు యాత్రలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలని ప్రజలను కోరనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు బ్రేక్ పడింది. దళితబంధు, బిసి బంధు గృహలక్ష్మి, మైనార్టీ బంధు తదితర పథకాల ప్రొసిడింగ్స్ అందచేశారు. ఎన్నికల షెడ్యూల్ వస్తుందని యుద్ధప్రాతిపదికపై పనులను మంజూరు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ అమలు చేయనున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు ఓటర్లకు సూచిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి సిద్ధమవ్వగా అధికారయంత్రాంగం మాత్రం ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయడంపై దృష్టి సారించింది.

# సింగరేణిలో ఎన్నికలు జరిగేనా?

మొదటి పేజీ తురువాయి..

ఈ విషయంలో ఈ నెల 11వ తేదీన తీర్పు ఇవ్వడానికి నిర్ణయం తెలిపారు. కాగా ఈ లోగా రెండు రోజుల క్రితం రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించాలని, అందుకోసం కేంద్ర ఎన్నికల కమీషన్ తేదీలను కూడా ప్రకటించింది. దరిమిలా అటు రాష్ట్ర శాసన సభ ఎన్నికలు ఒక వైపు, ఈ లోగానే సింగరేణి ఎన్నికలు నిర్వహిస్తారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. షెడ్యూల్డ్ ప్రకారం ఒక వైపు సింగరేణి ఎన్నికల నిర్వహణ అధికారి వ్యవహరిస్తుండగా, కేంద్ర ఎన్నికల కమీషన్ రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్డ్ ఖరారు చేయడం వల్ల ఎన్నికలు జరుగుతాయా లేక వాయిదా వేస్తారా అని కార్మిక వర్గాలలో విపరీతంగా చర్చ జరుగుతుంది. రెండు ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాగా ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలు కొంత కాలం వాయిదా వేయాలని కార్మిక సంఘాలు ప్రతిపాదనలు చేస్తుండగా, మరికొన్ని సంఘాలుఎన్నికలు జరపక ముందు ఉన్న పద్ధతి ప్రకారం అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం వహించాలని వాధిస్తున్నారు. ఇక ఎన్నికలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించాలని కొన్ని ముఖ్యమైన కార్మిక సంఘాలు కాలపరిమితి దాటిపోయి నాలుగు సంవత్సరాలు అవుతుందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టును కూడా ఏఐటియుసి ఇలాంటి సంఘాలు ఆశ్రయించారు. ఏది ఏమైనప్పటికీ బుధవారం 11వ తేదీన వచ్చే హైకోర్టు తీర్పు కోసం అటు యాజమాన్యం, కార్మిక సంఘాలు, కార్మికులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఈ - సువిధ మొబైల్ యాప్ ద్వారా అనుమతులు, నామినేషన్ సులువు

మొదటి పేజీ తురువాయి..



ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సి-విజిల్, ఈ-సువిద యాప్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ-సువిద యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని, అదేవిధంగా నామినేషన్ కూడా ఈ-సువిద యాప్ ద్వారా వేసే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ కల్పించదని అన్నారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఎజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటీల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలు వారి ద్వారా పొలిటికల్ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుండి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతిదానిపై ప్రెస్ పేరు, సెల్ ఫోన్ వివరాలను తప్పక అచ్చువేయాలని, ఆ దిశగా స్పష్టమైన ఆదేశాలను ప్రింటింగ్ ప్రెస్‌లకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియాన, దివ్యాంగుల కొరకు ర్యాంపుల వీల్ చైర్ మొదలగు మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బరాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి చంద్రమౌళి, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సీపీఐ(ఎం) వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహన చారి, ఎస్‌కే.సిరాజ్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి అబ్బాస్ సమీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకు పకడ్బంధీగా

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ

మొదటి పేజీ తురువాయి..

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్, డిసిపి వైభవ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ నవంబర్ 3న వస్తుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13 వరకు నామినేషన్ల స్క్రూటినీ, నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జిల్లాలో 2వ ఓటరు జాబితా సవరణ తుగి ఓటరు జాబితా ప్రకారం 6లక్షల 94వేల 612 మంది ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 30 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 837 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటరుకు రెండు కిలోమీటర్ల రేడియెస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదును ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫొటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24గంటల వ్యవధిలో, బస్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్‌లలో 48గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాల్లో 72 గంటల వ్యవధిలో పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రవర్త నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతిననిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపి వైభవ్ గైక్వాడ్ మాట్లాడుతూ అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పాత్రికేయులు, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులున్నారు.

# ఎక్లాస్‌పూర్‌లో విషాదం

## కౌలు రైతు యువ దంపతుల ఆత్మహత్య

మొదటి పేజీ తురువాయి..

వివరాలు ఈవిధంగా ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయితీ పరిధిలోని నెల్లిపల్లి గ్రామంలో కటుకు ఆశోక్ (32) అతని భార్య కటుకు సంగీత (27) మంగళవారం తెల్లవారు జామున పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ గోదావరి నది ఉప్పొంగి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి కాగా అశోక్ కౌలు చేస్తున్నన 2ఎకరాల పత్తి, 3ఎకరాల వరి పంట పూర్తిగా దెబ్బతింది. దీనికోసం పలువురి దగ్గర అప్పులు చేయగా అవి తీర్చలేక మదనపడుతూ బార్యభర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వీరికి 5సంవత్సరా కుమారుడు సాయి, నాలుగు సంవత్సరాల కుమార్తె సనా ఉన్నారు. మంథని ఎస్సై కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు ఆత్మహత్య చేసుకోగా చిన్నారులు ఆనాథలుగా మారారు. కాగా గ్రామస్థులు చిన్నారులను చూసి కంటతడి పెడుతున్నారు.

# సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్... ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

ఓదెల, ప్రభాత వార్త:



సంక్షేమంలో తెలంగాణలో నంబర్ వన్ లో ఉన్నామని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటు తప్పదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పోత్కపల్లి గ్రామంతో పాటు రూపునారాయణ పేటలో గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి సిఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని ఆరు గ్యారంటీలు ఇచ్చినా.... 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడ కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్, జిల్లాకు ఓ మెడికల్ కాలేజ్ లాంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. మహిళ భవనానికి 15 లక్షల రూపాయలు కేటాయించామని, హాస్పటల్ నిర్మించుకోవడం జరిగిందని, గ్రామంలో 16 కోట్ల 25 లక్షల రూపాయల రైతుబంధు ఇవ్వడం జరిగిందని, కుమ్మరి సంఘం భవనానికి నిధులు కేటాయించామని, ఒక్క నెల రోజుల్లోపు పోత్కపల్లి నుండి గుంపుల వరకు తారు రోడ్డు పూర్తి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కునారపు రేణుకాదేవి, మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఎంపిటిసి రెడ్డి స్వరూప శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ సతీష్, మండల యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, అనుబంధ సంఘాల అధ్యక్షులు గట్టు మహేష్, గుండేటి మధు, బుద్దే పోశెట్టి, ఆలయ కమిటి ధర్మకర్తలు డాక్టర్ రాజన్న, ఆరెల్లి మొండయ్య, చింతం మొగిళి, మండల కో ఆప్షన్ మీర్జా శాహెర్, గ్రామశాఖ అధ్యక్షులు రవి, రైతు సమితి కో ఆర్డినేటర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, వంగ ఐలు కుమార్, డైరెక్టర్ డా. రాజన్న, ఆళ్ళ శివారెడ్డి, సర్వయ్య, మనోహార్ రెడ్డి, ఆజారుద్దీన్, వేయుగండ్ల తిరుపతి, డా. రవి, మాచర్ల సాయిలు, భాను, సదయ్య, ఇజాజ్, ఆళ్ళ స్వప్న, చిక్కుడు రమ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



గంబీర్‌పూర్ పద్మశాలీ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అలువాల సత్యనారాయణ, వాసాల రాజగంగారాంలు మంగళవారం తెలిపారు. వీరిలో అధ్యక్షునిగా పోతు బుచ్చన్న, ఉపాధ్యక్షులుగా గుంటుక నాదం, ప్రధాన కార్యదర్శిగా గజం శంకర్, కోశాధికారిగా చిలువేరి గంగేశ్వర్‌లతో పాటూ కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు బుచ్చన్న మాట్లాడుతూ పద్మశాలీ వెల్ఫేర్ సొసైటీ బలోపేతానికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కోరుట్ల పట్టణంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న గంబీర్‌పూర్ ప్రాంత పద్మశాలీలంతా సొసైటీ ఏర్పాటు చేసుకొని సంఘటితంగా ముందుకు సాగుతామన్నారు.

## ములాయం సింగ్ యాదవ్ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ వర్ధంతి వేడుకలను బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ములాయం సింగ్ పేదలకు విద్య, వైద్యం, నిరుపేదలకు, యువకులకు ఎంతో సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రషీద్‌ఖాన్, హరీష్‌యాదవ్, ఆరీఫ్‌ఖాన్, ఖైరత్‌అలీ, అజీం అలీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్**

నిర్మల్ జిల్లా ప్రతినిది/నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా ఎన్నికల నియమ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌లు పేర్కొన్నారు. ఈనెల 9 నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వరుణ్‌రెడ్డి తెలిపారు. 9వ తేది సోమవారం రోజు ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడం జరిగిందని అన్నారు. మంగళవారం రోజు జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల షెడ్యూల్ నిబంధనలను, వాటి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ గంగారెడ్డిలతో కలిసి ప్రెస్‌మీట్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదిన నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణకు నవంబర్ 10, నవంబర్ 13న స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది 15 వరకు, నవంబర్ 30వ తేదిన ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ చేయనున్నట్లు తెలిపారు. మూడు నియోజకవర్గాలైన ఖానాపూర్, నిర్మల్, ముథోల్‌లలో పురుషులు 3,44,458 మంది, మహిళలు 3,66,683 మంది, థర్డ్ జెండర్ 49 మంది ఉండగా మొత్తం ఓటర్లు 7,11,190 మంది ఉన్నట్లు తెలిపారు. మూడు నియోజకవర్గాల పరిధిలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 922 ఉన్నాయని తెలిపారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు కాలేజీలు, ఈవీఎంలపై అవగాహన, సాంగ్స్, పివిడిటి, ట్రైబల్ వెల్ఫేర్ గ్రామాలలో అవగాహన కల్పించడం ద్వారా 3.31 శాతం పెరగడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లో గ్రామ సభల ద్వారా సెల్ఫీ విత్ పోలింగ్‌స్టేషన్ ద్వారా కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఒక్కో పోలింగ్‌స్షేన్‌లో 1500 మంది ఓటర్లను మించకుండా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఒకవేళ రద్దీ ఎక్కువైన దృష్ట్యా మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు కస్బా, 3 లేదా 4 ఉన్నాయని అన్నారు. అక్కడ సంబంధిత అధికారులు సమన్వయంతో ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని పేర్కొన్నారు. వికలాంగులకు, వృద్దులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ స్టేషన్ల వద్ద వారికోసం వీల్‌చైర్స్, ర్యాంపులు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఓటువేయడానికి వెళ్లినప్పుడు ఓటర్లు తమవెంట ఓటరుఐడి కార్డు, ఆధార్, పాన్, బ్యాంక్‌పాస్‌బుక్, పాన్‌కార్డు, ఏదేని ఒక ఐడెంటిటి ప్రూఫ్‌గా తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుంవా వాలంటీర్లను కూడా ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమకు సంబంధించిన బ్యానర్స్, ఫ్లెక్సీలను వెంటనే తొలగించడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరైనా ఫేక్ న్యూస్‌లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంచి పండుగ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సక్షం, సువిధ యాప్‌లను పోర్టల్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అక్టోబర్ 31 వరకు ఎవరైనా మిగిలిఉంటే తాము ఓటు హక్కును పొందేందుకు అప్లై చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

బిజిగిరిషరీఫ్ - పోత్కపల్లి రైల్వే స్టేషన్ల మధ్య రైలు పట్టాలపై ఎగువ లైన్ లో వెళ్ళే టిఆర్ నెం: 12707 ఏపి సంపార్క్ క్రాంతి ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకుని మృతి చెంది ఉంటాడని, మృతుడు గురువారం రాత్రి సుమారు 40 - 45 సంవత్సరాల వయస్సు ఉంటాడన్ని రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. శవం ఈడ్చుబడినందున పూర్తిగా నుజ్జు నుజ్జు అయిందని, ముఖం గుర్తు పట్టడానికి వీలు లేకుండా ఉన్నదని తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని, దుస్తులు నలుపు కలర్ ప్యాంటు ధరించి ఉన్నడని తెలిపారు. శవాన్ని గోదావరిఖని గవర్నమెంట్ హస్పటల్ మార్చురీ లో భద్రపరిచినట్లు, ఏమైనా వివరాలు తెలిపినచో జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి తెలుపాలని సూచించారు.

## బెల్టు షాపు నిర్వాహకులపై కేసు నమోదు

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా మండలంలోని పలు బెల్ట్ షాపులపై ఎస్సై శ్వేత ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు.కాగా రాజారాంపెల్లిలో రెండు, అంబారిపేటలో మూడు, కప్పరావుపేటలో రెండు, శాఖపూర్‌లో ఒకటి, వెల్గటూర్‌లో ఒకటి, సుమారుగా 9 బెల్ట్ షాపులపై దాడిచేసి రూ.1,04,461 విలువగల మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని 9 మంది బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్వేత పేర్కొన్నారు.

## నాటు సారా కేంద్రంపై పోలీసుల దాడులు

**-30 లీటర్ల ఇప్పపువ్వు,బెల్లం పానకం ధ్వంసం**

**-5 లీటర్ల గుడుంబా స్వాధీనం**

**-మహిళ పై కేసు నమోదు**

కోనరావుపేట,ప్రభాతవార్త





నాటు సారా తయారీ కేంద్రం పై పోలీసులు దాడులు చేశారు. మంగళవారం కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండా గ్రామానికి చెందిన అజ్మీరా సుశీల ఇంటి వద్ద గుడుంబా తయారు చేస్తుందన్న పక్కా సమాచారం మేరకు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ దాడిలో 30 లీటర్ల ఇప్పపువ్వు, బెల్లం పానకంను ధ్వంసం చేయడంతో పాటు తయారు చేసిన 5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సారా తయారీకి పాల్పడిన సుశీల పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ దాడిలో కానిస్టేబుళ్లు విశాల్‌రాజ్,రవి, తిరుపతి, హుస్సేన్‌లు ఉన్నారు.

# కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

12న బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగే కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్ పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం మండల పట్టణ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. నుండి వినోబా మందిర్ నుండి భారీ ర్యాలీగా నిర్వహిస్తూ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశంలో పాల్గొంటున్నారని, దీనికి మండల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ఈఐ ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత్ లవ్‌కుమార్, జిల్లా కిసాన్ అధ్యక్షులు మరీ నరసింహారెడ్డి, రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన జిల్లా కో ఆర్డినేటర్ రమేష్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, కోర్ కమిటీ నాయకులు రాఘవరెడ్డి, భూపాల్‌రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, జంగయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, కుక్క కుమార్, నాయకులు, జింకల కుమార్, జై సూర్య, భోగ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# భావసారూప్యం గల పార్టీలతో పొత్తుకు సిద్ధం: తమ్మినేని

నిడమనూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా సీపీఎం మొదటి నుండి ఖచ్చితమైన అభిప్రాయాన్ని కలిగి ఉందని, దేశానికి ప్రమాదకరమైన బిజెపి ఎదుగుదలను నిలువరించడమే సీపీఎం లక్ష్యమని, బిజెపి దాని అనుబంధ సంఘాల విధానాలకు, మోదీ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, మాతో సారూప్యం గల పార్టీలు ఏవైనా ఉంటే వాటితో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ పతనం ప్రారంభమైందని ఇండియా కూటమి విధానాలతో మోదీకి భయం పట్టుకుందన్నారు. ఇండియా అని పేరును మార్చి భారత్ పిలవాలని మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అతని భయానికి నిదర్శనమనా న్నరు. ఇండియా కూటమి పేరును ఉచ్చరించడానికి భయపడుతున్నారని, దేశం పేరు మారిస్తే దేశ ప్రజల బతుకులు మారవని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం హర్షణీయమైనప్పటికీ అమలుకు కాలయాపన సరైంది కాదన్నారు. ఈ బిల్లు పేరుతో మహిళల్లో సానుభూతి పొందాలని, ఆలోచన, దాని అమలులో చిత్తశుద్ధి లేకపోవడం దేశ ప్రజలు గమనిస్తున్నారని, దేశంలో జనగణనతో పాటు కులగణన జరగాలని ఆయన అన్నారు. గతంలో తెలంగాణలో కూడా బిజెపి పాగా వేసి అధికారంలోకి రావాలని కుట్రలు చేసిందని, దా నిని కమ్యూనిస్టులు అ డ్డుకున్నారన్నారు. ము నుగోడు ఉప ఎ న్ని క లకు ముందు బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడిన కెసిఆర్ ఇప్పుడు యూ టర్న్ తీసుకున్నారని, మా వైఖరిలో మార్పు లే దని స్పష్టం చేశారు. బిజెపికి అనుకూలంగా కెసిఆర్ ఇప్పుడు మాట్లాడుతున్నారని, ఎన్‌డిఏ అధికారంలోకి వస్తే మా భాగస్వామ్యంతోనే సాధ్యమనే మాటలు టిఆర్ఎస్ పార్టీ మంత్రుల నోట వింటున్నామని, ప్రజలు ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇండియా కూటమిలోని ప్రధాన భాగస్వామి అయిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో బిఆర్ఎస్ కె ంబెలెత్తుందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విమర్శించడం తప్ప బిఆర్ఎస్ కొత్తగా హామీలు ఇవ్వలేకపోతుందని, దీనికి కారణంగా గతంలో ఇచ్చిన హామీలే అమలు చేయలేకపోయారన్నారు. సీపీఎం దేశవ్యాప్తంగా ఇండియా కూటమితో కలిసి పనిచేస్తుందని, తెలంగాణలో పార్టీ నిర్ణయించుకున్న స్థానాల్లో పోటీలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ఎండి హాషం, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు, ఎండి సలీం, కొండేటి శ్రీను, అవుతా సైదులు, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కత్తి లింగారెడ్డి, కుర్ర శంకర్, కోమండ్ల గురవయ్య, మలికంటి చంద్రశేఖర్, వింజమూరి శివ, ఆకారపు నరేష్, ఇంజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కమిటీల ఏర్పాటు

నిడమనూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కమిటీలను ఎన్నిక చేశారు. నియోజకవర్గ స్థాయి యూత్ కార్యదర్శిగా నిడమనూరుకు చెందిన కోలా శ్యామ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్, నాగార్జునసాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మేరెడ్డి వివేక్, పురుషోత్తంరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు, రాతలు తొలగింపు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండలం కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో బీ.యాదగిరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని చౌరస్తాలలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. గోడలపై ఉన్న రాజకీయ నాయకుల సంబంధించిన రాతలను సున్నంతో తుడిపి వేశారు. ఎన్నికల కోడ్ అమలు కోసం అధికారులు, ప్రజలు సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఆయన వెంట ఎంపీవో పద్మావతి, సిబ్బంది ఉన్నారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా బానోత్ వినోద్ నాయక్

తుర్కపల్లి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా తుర్కపల్లి మండలం మోతిరాంతండా గ్రామానికి చెందిన బానోత్ వినోద్ నాయక్‌ను నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి,




భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవాత్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మిర్యాలగూడను జిల్లాగా వెంటనే ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు, మాల మాలహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, డాక్టర్ రాజు, మాలోతు దశరథనాయక్,మారం శ్రీనివాస్, కోలా సైదులుముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ఏ మాత్రం మిర్యాలగూడ ప్రాంతంపై అభిమానం, చిత్తశుద్ధి ఉంటే మిర్యాలగూడను జిల్లా ఏర్పాటు అయ్యేలా పార్టీలపై వత్తిడి తేవాలని కోరారు. రాష్ట్రంలో అతి చిన్న పట్టణాలు, నియోజకవర్గాలు జిల్లాలుగా ఏర్పడి అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జోసేఫ్, బంటు కవిత, శేషు, దుర్గాప్రసాద్, నీలా మోహన్‌రావు, ప్రసాద్‌రావు, మాణిక్యం, నగేష్, మాద్గుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులను రౌడీషీటర్లుగా చేస్తున్నా..బిఆర్ఎస్ పాలకులు


మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలకులు బహుజనులను రౌడీషీటర్లుగా చేస్తున్నారని, మంత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం బిఎస్‌పి రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ జె.రాజు నివాసంలో విలేకర్లతో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి బిసి నేత వట్టె జానయ్యపై 72 అక్రమ కేసులు పెట్టించి అయననే 45 రోజులుగా అజ్ఞాతంలో ఉంచారని, హోంమంత్రి మహమూద్‌అలీ గన్‌మాన్‌ను కొట్టాడని, మంత్రి దయాకర్‌రావు దౌర్జన్యాలకు లెక్క లేదన్నారు. రాష్ట్రంలో గడిల పాలనకు నిదర్శనమన్నారు.సమగ్ర కుటుంబ సర్వేను వెల్లడించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బిఎస్‌పి 119 స్థానాలకు పోటీ చేస్తుందని, బిసిలకు 60 నుండి 70 సీట్లు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ బిసిలకు 34 సీట్లు ఇవ్వడం బిచ్చమా అని ప్రశ్నించారు. బహుజనుల రాజ్యాన్ని తీసుకరావాలని గ్రామ గ్రామాన తీర్మానం చేయాలని కోరారు.



# తెలంగాణ తొలి ఉద్యమ కెరటం నర్సింహారెడ్డి అస్తమయం

**-నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**





జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
తొలి తెలంగాణ ఉద్యమకారుడు తాటిపర్తి నర్సింహారెడ్డి(78) అనారోగ్యంతో మంగళ వారం తుదిశ్వాస విడిచారు. జగి త్యాల జిల్లా పెగడపల్లి మండల బతికెపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి నర్సింహా రెడ్డి తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి రాష్ట్రసాధన కోసం తన శరీరంలో బుల్లెట్ దిగినా వెను కడుగు వేయకుండా ఉద్యమించి స్పూర్తిగా నిలిచారు.అలాగే మలి దశ తెలంగాణ ఉద్యమంలో నర్సింహారెడ్డి తనవంతు పాత్ర పోషించి రాష్ట్ర సాధనకు కృషి చేశారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో భాద పడుతూ మంగళ వారం మృతి చెంద డంతో బతికెపల్లి, జగిత్యాలలో విషాధ చాయలు అలుముకున్నాయి. పార్ధివ దేహాన్ని జగిత్యాలలోని నర్సింహారెడ్డి ఇంట్లో ఉంచారు. మృతుడు నర్సింహా రెడ్డి కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన రెడ్డికి చిన్నాన్న కావడంతో బతికెపల్లి, జగిత్యాల తదితర గ్రామాల నుండి బంధవులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ ప్రముఖులు వచ్చి నివాళుల ర్పించారు. మృతుడికి భార్య సరళా దేవి,ఇద్దరు కుమారులు రాంమోహన్‌రెడ్డి,శరత్ చంద్రారెడ్డి,కూతురు దీపికలు ఉన్నారు.జగిత్యాలలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం,టి. విజయలక్ష్మి,బతికెపల్లి సర్పంచ్ టి.శోభారాణి, నాయకులు కరుణాకర్‌రెడ్డి,బండ శంకర్, దేవేంధర్‌రెడ్డి,పులి రాము, మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి,దావ సురేష్,సమిండ్ల శ్రీనివాస్, తదితరులు నివాళులర్పించారు.

## డా.బిఆర్ అంబేద్కర్ స్వగృహాన్ని సందర్శించిన తెలంగాణ మాల మహానాడు నాయకులు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
ముంబై దాదార్ మాటుంగాలోని రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ స్వగృహాన్ని, చైత్య భూమిలోని ఆయన సమాధిని సందర్శించిన తెలంగాణ మాల మహానాడు జగిత్యాల జిల్లా నాయకులు.అనంతరం జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ మా దైవం రాజ్యాంగ నిర్మాత జీవించిన ఇల్లును సందర్శించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు డా.బిఆర్ అంబేద్కర్ ఇల్లును,చైత్య భూమిలోని ఆయన సమాధిని దర్శించుకో వాలని కోరారు. అందువల్ల ఆయన స్మృతులను, జ్ఞానాన్ని మనం పొందు తామని అన్నారు. మేము ఈ ప్రదేశంలో తిరుగు తుంటే ఆయన జ్ఞాపకాలు, రాజ్యాంగం కోసం ఆయన పడ్డ శ్రమ మనకు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు.ప్రతి ఒక్క భారతీయుడు రాజ్యాంగాన్ని అవపోసన పట్టాలని అందువల్ల మనం చైతన్య వంతులవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నర్ర రాజేంధర్,జిల్లా ఉపాధ్యాక్షులు తోట జగన్,జిల్లా నాయకులు నర్ర చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వృద్ధులను వేధిస్తే చర్యలు తప్పవు

**జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
వయోవృద్ధులపై దాడులు చేసినా,వేధింపులకు గురిచేసిన వారిపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా సంక్షేమ అధికార ఆడెపు భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా,డివిజన్ మండలాల,జగిత్యాల పట్టణ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా సంక్షేమ అధికారిని కలిశారు.జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారిగా బదిలీపై వచ్చి భాస్కర్ భాధ్యతలు తీసుకున్న సందర్భంగా సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా,డివిజన్,మండల,జగిత్యాల పట్టణ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పుష్పగుచ్ఛలతో స్వాగతించి శుభాకాంక్షలు తెలిపి పట్టు శాలువాలతో సత్కరించారు.వయోవృద్ధుల చట్టం అవగాహన,పిలుపు పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్‌కు జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ బహుకరించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజన్స్‌న వేధింపులకు, నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రుల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాస, జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోల దృష్టికి జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సత్వరం తీసుకు వస్తున్న,తగు కౌన్సిలింగ్ చేస్తున్న జిల్లా,డివిజన్ల, మండలాల సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులను జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిగా తాను నిర్వహించే శాఖలకు అంకితభావ సేవలు అహర్నిశలు అందిస్తానని భాస్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల్‌చారి,యాకూబ్



హుస్సేన్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు పి.సతీష్‌రాజు,కార్యదర్శి మానాల కిషన్,మెట్‌పల్లి డివిజన్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఒజ్జల బుచ్చిరెడ్డి,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,ఎఫ్ఆర్ఓ కొండయ్య,ఆఫీసు పర్యవేక్షకుడు చంద్రమోహాన్,జిల్లా,డివిజన్ మండల, పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మె విరమించిన ఆశావర్కర్లు

**- హెల్త్ డైరెక్టర్ హామీతో విరమణ**
**- సిఐటియు జిల్లా కో కన్వీనర్ రాజలింగం**



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
గత 15 రోజులుగా సమ్మెలో ఉన్న ఆశావర్కర్లు సిఐటియు రాష్ట్ర నాయకులతో చర్చించి హెల్త్ డైరెక్టర్ ఇచ్చిన హామీతో సమ్మె విరమించాలని సిఐటియు జగిత్యాల జిల్లా కో కన్వీనర్ ముడుగం రాజలింగం పేర్కొ న్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాలలోని ఆశావర్కర్లు కూడా సమ్మె విరమించి ఇదే రోజు విధుల్లో చేరారని పేర్కొన్నారు.ఐఎఎస్ ఆధ్వ ర్యంలో కమిటీని వేసి ఆశాల 18 డిమాండ్లపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని హామీకి కట్టుబడి ఉన్నామన్నారు. పెండింగ్ పిఆర్సీ ఏరియర్స్, కరోనా రిస్క్,అలవెన్సు, సమ్మెకాలపు వేతనాలు, ఇతర పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని రాజలింగం తెలిపారు.వీటికి తోడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యం సమ్మె విరమణకు తోడయ్యిందని రాజలింగం పేర్కొన్నారు. కె.గంగమ్మ, పద్మ,వనిత, తిరుమల,వేదవాని, గంగజమున, వసంత, సావిత్రి,విజయలక్ష్మి,భాగ్యలక్ష్మి,జయలక్ష్మిలు ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణ విశ్వహిందూ పరిషత్ పట్టణ శాఖ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం,ఆలయాలకు ధూప దీప నైవేద్యం కేటాయించడం,టవర్ ప్రాంతంలో ధర్మస్థలికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను కలిసి శ్రీరాముని చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.

# జగిత్యాల వార్త



## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన వినోద్‌కు సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన నీలం వినోద్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 2023 కానిస్టేబుల్ ఫలితాల్లో ఐటీ కమ్యూనికేషన్ రంగంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సందర్బంగా అంబ్కేదర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆచరించి అందరూ చదవాలనే ఆయన చెప్పిన మార్గంలో నడిచి ఇలాగే అందరూ ఉద్యోగాలు సాధించాలని మరెందరికో స్పూర్తి దాయకంగా నిలవాలని కోరారు.వినోద్ మాట్లాడుతూ చదువు అనే ఆయుధం పట్టుకొని నాలాగే ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా చదివి తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తేవాలని నాకు సన్మానం చేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్‌లోని పండ్ల తోటలను సందర్శించిన జిల్లా సహాకార సంఘాల అధ్యక్షులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 3 రోజుల కాశ్మీర్ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలోని సహకార సంఘాల అధ్యక్షులు మంగళవారం కాశ్మీర్‌లోని ఆపిల్ పండ్ల తోటలను,కాశ్మీర్ కుంకుమ పువ్వు తోటలను సందర్శించడం జరిగింది.ఇదే కాకుండా కాశ్మీర్‌లో పండించే ఖాజు,బాధం పంటలను కూడా సందర్శించి వాటి యొక్క విషయాలు తెలుసుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో డిసిఎంఎస్ అధ్యక్షులు ఎ.శ్రీకాంత్‌రెడ్డి,జగిత్యాల జిల్లా ప్యాక్స్ ఫోరం అధ్యక్షులు రాజసుమన్‌రావు,ఉపాధ్యాక్షులు నర్సా రెడ్డి,ప్రధాన కార్యదర్శి పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి,జగిత్యాల జిల్లాలోని ఇతర సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందగా మంగళవారం రోజున జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రాజేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాసారపు ప్రవీణ్‌గౌడ్,చిట్యాల శ్రీకాంత్,పొన్నం రాజయ్య,నవీన్,కత్తెర పాక గణేష్,నగులపెల్లి మహిపాల్‌రెడ్డి,ఎండ్రికాయల గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు అందరు సహకరించాలి




**చింతలపాలెం అక్టోబర్ 10 ప్రభాతవార్త**

చింతలపాలెం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా సైదిరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చింతలపాలెం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న హరీష్‌రెడ్డి సూర్యాపేట వీఆర్‌కు బదిలీ కావడంతో నల్లగొండ డిఎస్‌బిలో ఎస్ఐగా ఉన్న సైదిరెడ్డి ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి గ్రామంపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందినవారు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఎ క్కడైనా అసాంఘిక కార్యకలా పాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఆం ధ్ర ప్రాంత సరిహద్దు మం దలం కాబట్టి పోలీసుల ఆధ్వర్యంలో ఖచ్చితంగా చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు.

# హరే రామ హరే కృష్ణ నామ జపంతో మార్మోగిన

### శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక భావానంద అష్టకం

**రాజాపేట ప్రభాతవార్త:**

శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తనం నిర్వహించడం జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సత్యనారాయణ, డాక్టర్ జోగ జ్ఞానేందర్, నాల్ల శేఖర్, పొన్న సంతోష్, అడేపు శేఖర్, బిర్రు శ్రీను, కోనూరు బిక్షపతి, ఎక్కలదేవి సోమరాజు దంపతులు, ఉప్పల రమేష్



తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. విద్యార్థులకు పెన్నులు దాత నాళ్ళ శేఖర్ చేతులమీదుగా అందజేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంఒల శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పటణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. సోమవారం భజన సందర్భంగా ప్రసాద దాత మంగళవారం ఏకాదశి సందర్భంగా ఆలయంలోని దేవతామూర్తులకు పూలమాలల అలంకరణ దాత కాకర్ల రామచంద్రం సుజాత దంపతులు వారి కుటుంబ సభ్యులు కాకల్ల ఉదయ్‌కుమార్, కావ్య, మనస్విని ఉత్తేజ్, కాకళ్ల రంజిత్‌కుమార్, మౌనికలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు అక్టోబర్ 10 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసాపారాయణములు, తమలపాకులతో అర్చనలు, సింధూరంతో అలంకరణలు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర మ్‌న్ శెట్టి రాజకుమార్, సుదర్శ నం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బొందుగుల, లక్ష్మక్కపెల్లిలలో మహేంద్ర యువసేన కమిటీ

**రాజాపేట ప్రభాతవార్త:**


రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్ల కుదురురాజు, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులు బోయిన సపంత్, ఉపాధ్యక్షులు శనిగారం కరుణాకర్, సెక్రెటరీ జనరల్ గొల్లూరి అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిలు బాల్ద శ్రీశైలం, రాజమైన మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాలూరి వెంకటేష్, కార్యదర్శి ముక్కా ప్రశాంత్, కోశాధికారి నర్మెట్ట సంపత్, కార్యవర్గ సభ్యులు బాల్ద చిన్నబాబు, బోయిన ప్రశాంత్, బసవరాజు కనకరాజు, బోదాస్ అశోక్‌గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజ, గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప సిద్ధులు, ఉప సర్పంచ్ బాల బ్రహ్మం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము పాండు, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట శంకర్, యువజన విభాగం అధ్యక్షులు బసవరాజు, రమేష్, మహేంద్ర విషయ పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లక్ష్మక్కపల్లి గ్రామంలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకుదురు రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు గిరిరాజు, మహేష్ ఆధ్వర్యంలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులు ఇంజ బాలరాజు, ఉపాధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్, సెక్రెటరీ జనరల్ ఇంజ సాయికుమార్, ప్రధాన కార్యదర్శి గిరిరాజు సురేష్, కార్యదర్శి ఇంజ శ్రీకాంత్, కార్యదర్శి ఇండ్ల బాలరాజు, కోశాధికారి ఇండ్ల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసు, కనకరాజు శ్రవణ్‌కుమార్, సతీష్, బాల సాయిలు, ప్రశాంత్‌గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజా లక్ష్మి, లక్ష్మయ్య, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మరియు ఆలేరు నియోజకవర్గ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో మండలానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నిమ్మాని సుబ్రహ్మణ్యం, గంగపురం మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పచ్చిమట్ల మదర్ గౌడ్‌ని నియమితులైన సందర్భంగా వారికి నియామక పత్రాలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తండా పాండురంగయ్య, బోయిని జన్నీ, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్



అధ్యక్షులు బొట్ల నర్సింగరావు, మోటకొండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మగాని ప్రభాకర్ గౌడ్, కొల్లూరి మహేందర్, వండల మల్లేష్, రాజబోయిన మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల ఫౌండేషన్‌చే ఆర్థిక సహాయం

**వలిగొండ, ప్రభాతవార్త :**



మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన కందుల అంజయ్య, బందారపు రాములమ్మ, మాదా జగన్ గౌడ్ కుటుంబాలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన పైళ్ల ఫౌండేషన్ ద్వారా ఒక్కొరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, కందుల శంకరయ్య, బందరపు మల్లయ్య గౌడ్, నల్ల దుర్గయ్య, కుమ్మరి నరసింహ, జువ్వగాని నరసింహ, మార్కా సత్యనారాయణ గౌడ్, కందుల ప్రవీణ్, మాద జగన్ గౌడ్, మాద సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి చామల ఉదయ్ చందర్ రెడ్డి చేరిక

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

బంగారు తెలంగాణ సాధనకు బాటగా నిలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ అభివృద్ధి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ యువ నేతగా పేరు పొందిన నాయకులు చామల ఉదయ్ చందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి మంగళవారం ప్రగతి భవన్లో మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరారు. కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మహేందర్ రెడ్డి, కల్వకుంట్ల వంశీధర్ రాజు ఉన్నారు.



# ఆశీర్వదించండి..ప్రజలకు అండగా ఉంటా

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిశ్రీనివాస్**

**-నిమ్మపల్లిలో గడపగడకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఇరువై ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉన్నా, కష్టా సుఖాల్లో పాలు పంచుకున్నా, ఒక్కసారి ఆశీర్వదించండి, అండగా ఉంటానని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొని, ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపిస్తే, గతంలో కంటే మరింతా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఎన్నికల్లో ఓడినప్పటికి, ఇరువై ఏళ్లుగా ప్రజల మధ్యనే ఉన్నానని, ఈ ప్రాంత వాసిగా కష్ట, సుఖాలు తెలిసిన వ్యక్తిగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అంతకుముందుకు గ్రామంలో ఉన్న పెద్ద మనుషులతో కలిసి అప్యాయంగా,పేరు పెట్టి ప్రతి ఒక్కరిని పలకరించి, ఈసారైనా తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్‌పాషా,నాయకులు చేపూరి గంగాధర్,భూమేష్, తాళ్లపల్లి ప్రభాకర్,మానుక సత్యం,సదానందం, బండ సత్తయ్య, రుక్మిణి, గోపాల్‌తో పాటు వంద మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నక్క కిష్టయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆత్మ చైర్మన్ ఏలేటి రాజిరెడ్డి సడ్డకుడు మామిడి గంగారెడ్డి చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ధర్మారం గ్రామానికి చెందిన యాగండ్ల తిరుపతి తండ్రి దుబ్బయ్య మరణించగా వారి కుటుంబ సభ్యు లను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ 28వ వార్డుకి చెందిన మేక ప్రణయ్ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించగా జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. వెంట నాయకులు నక్కల రవీంధర్‌రెడ్డి,దావ సురేష్,సర్పంచ్‌లు చెరుకు జాన్,నారాయణ గౌడ్,నాయకులు సత్తిరెడ్డి, గంగన్న, దనేశ్వర్‌రావు,గిద్దె శంకర్,రాజు, శంకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను తొలగించి అర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలి

**-తహసీల్దార్‌కు**

**బిఎల్‌టీయు నాయకులు వినతి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ కేటాయింపులో అనర్హులను తొలగించి అర్హులకు కేటాయించాలని బిఎల్‌టీయు జిల్లా అధ్యక్షులు ముద్రకోళ్ల అంజనేయులు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల అవకతవకలపై లబ్దిదారులతో కలిసి మంగళవారం తహసీల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలాంటి సర్వే నిర్వహించకుండా ఇండ్లు, భూములున్న వారికి డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించారని ఆరోపించారు. పేదలను కాకుండా ఉన్న వారికి ఇండ్లు కేటాయించడం సరైన పద్దతి కాదన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు సహకరిస్తే, ప్రభుత్వానికి పేదలు సహరిస్తారని తహసీల్దాకు వివరించారు. మండల కేంద్రంలో ఇంత జరుగుతున్న ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం విచారకరమన్నారు. తక్షణం అధికారులు సమగ్ర విచారణ జరిపి అనర్హులకు తొలగించి అర్హులకు ఇండ్లు కేటాయిం చాలని తహసీల్దార్‌కు ఇచ్చిన



వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో అర్జిదారులు రాజు, ప్రవీణ్, ఖరీం, రాజు, శోభ, రమ, సునిత, కళావతి, భాగ్యలక్ష్మిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై బీఎల్‌ఓలకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎన్నిలక నియమావళిపై మండల స్థాయి బీఎల్‌ఓలతో తహసీల్దార్ లగిశెట్టి భూపతి మంగళవారం సమావేశం నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాలని సూచించారు. ఓటర్ లిస్టు తదితర అంశాలపై బీఎల్‌ఓలకు క్లుప్తంగా వివరించారు. ప్రతీ ఒక్క బీఎల్‌ఓలు అందుబాటులో ఉండాలని కోరారు. గతంలో ఓటు హక్కు కల్గిఉండి, ప్రస్తుత ఓటర్ లిస్టులో పేరు తొలగించబడి ఉంటే తిరిగి వారిని నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి బీఎల్‌ఓలతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ ఫ్లెక్సీలను తొలగించిన అధికారులు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ఎన్నికల నగారా మోగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను జిల్లా ఎలక్షన్ అధికారి ఆదేశాల మేరకు దగ్గరుండి తొలగించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ శశికళ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి రాజకీయ అభివృద్ధి పనుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## రాష్ట్రస్థాయి అండర్-17 ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

**-హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**

కోనరావుపేట,ప్రభాతవార్త





రాష్ట్ర స్థాయి అండర్-17 ఖోఖో పోటీలకు ధర్మారం విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ ఖాజామోహినోద్దిన్ తెలిపారు.కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వి.భవ్యశ్రీ, వి.శివమణి ఖోఖోలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్‌లో ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలబాలికల ఖోఖో విభాగంలో మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. ఈ నెల 13 నుండి 15వరకు వనపర్తి జిల్లా సోలీపూర్ గ్రామంలో నిర్వహించే పోటీలకు ఈ విద్యార్థులు పాల్గొని, తమ సత్తా చాటనున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల హెచ్‌ఎం. మురళి నాయక్,ఎస్‌ఎంసీ చైర్మన్ మాధవి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్‌ఎస్ నాయకులు ఎల్లె లక్ష్మినారాయణ, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్‌లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సామరస్యంగా, సజావుగా జరగాలి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

ఎన్నికలు సజావుగా జరగాలని లక్షెట్టిపేట సీఐ కృష్ణ , ఎస్సై లక్ష్మణ్ గ్రామస్థులను కోరారు. ఈ సందర్భంగా మండంలోని చందారం గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పటు సంగాల సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున ఎవరికి సంబంధించిన పార్టీ నాయకులు కార్యకర్తలు వారి పార్టీ గురించి ఏలాంటి విభేధాలు తలెత్తకుండా ప్రచారం చేసుకోవాలని ఏలాంటి అల్లర్లు జరిగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నిబంధనలకు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ రాజయ్య, హెడ్ కానిస్టేబుల్ సుభాష్, గ్రామ సర్పంచ్ జశ్వంత్, ఎంపీపీ అన్నం మండ చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ అనుమాల్ల పద్మవేణు, గ్రామస్థులు రవీంద్రరావు, వినోద్‌తో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేడెక్కిన రాజకీయం

- ఇంకా అభ్యర్థులను ప్రకటించని కాంగ్రెస్, బిజెపిలు
- వేలాది కోట్లతో చేసిన అభివృద్ధే భారీ మెజారిటీ వస్తుందనే నమ్మకంలో కెటిఆర్
- వేములవాడలో బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మినరసింహారావు ప్రచారం
- సిరిసిల్ల నియోజకవర్గంలో కెకె మహేందర్ రెడ్డి, వేములవాడలో ఆది శ్రీనివాస్‌ల ప్రచారం
- బిజెపిలో కొలిక్కిరాని అభ్యర్థుల ఎంపిక
- సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో 4,58,958 మంది ఓటర్లు



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ వాతవరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటించడంతో ఆ పార్టీ అభ్యర్థులు, నాయకులు ప్రచారంలోకి వెళ్ళిపోయారు. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. సిరిసిల్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి కల్వకుంట్ల తారకరామరావు, వేములవాడ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మినరసింహారావును పేర్లను ప్రకటించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ప్రచారం ప్రారంబించింది. ఆ పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. సిరిసిల్లలో వేలాది కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడంతో తనను నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తారనే నమ్మకంతో కెటిఆర్ ఉన్నారు. అలాగే వేములవాడలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు కాకుండ ఈ సారి చల్మెడకు టికెట్ కేటాయించడంతో నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబుతో కలిసి ఆయన ప్రచారం కొనసాగిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఇంకా ప్రకటించనప్పటికి సిరిసిల్ల నియోజకవర్గంలో గత కొన్ని మాసాలుగా కెకె మహేందర్ర రెడ్డి ప్రచారం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు. పక్కాగా టికెట్ తనకు కేటాయిస్తారనే నమ్మకంతో కెకె నియోజకవర్గంలో తిరుగుతున్నారు. వేములవాడలో ఆది శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించనుండడంతో ఆయన నియోజకవర్గాన్ని చుట్టి వస్తు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సారి రమేష్‌బాబు కాకుండ లక్ష్మినరసింహారావును అభ్యర్థిగా ప్రకటించడంతో గెలుపుపై ఆది శ్రీనివాస్ నమ్మకం పెంచుకున్నారు. బిజెపి పార్టీ రెండు నియోజకవర్గాలకు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆ పార్టీలో ప్రతిష్టంబన నెలకొంది. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి లగిశెట్టి శ్రీనివాస్, రెడ్డబోయిన గోపి తదితరులు టికెట్ ఆశిస్తున్నారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన లగిశెట్టిని అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందని బావిస్తున్నారు. వేములవాడలో మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, బిజెపి జిల్లా అద్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మహరాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్‌రావు పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలో విద్యాసాగర్‌రావుకు మంచి పరిచయాలు, పట్టు ఉండడంతో వికాస్‌కు టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. జిల్లాలో రెండు నియోజకవర్గాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటిస్తేనే ఆ పార్టీల్లో హడావుడి మొదలవుతుందని బావిస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో 4,58,958 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 2,22,815, మహిళలు2,36,106 మంది ఉన్నారు. 37 మంది జెండర్‌లుండగా సర్వీస్ ఓటర్లు 158 మంది ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,40,798 మంది ఓటర్లుండగా ఇందులో పురుషులు 1,17,872, మహిళలు1,22,920 మంది ఉన్నారు. జెండర్‌లు ఆరుగురు, సర్వీస్ ఓటర్లు 106 మంది ఉన్నారు. వేములవాడ నియోజకవర్గంలో 2,18,160 మంది ఓటర్లుండగా పురుషులు 1,04,943, మహిళలు 1,13,186 మంది ఉన్నారు. ఇందులో జెండర్‌లు 31 మంది, సర్వీస్ ఓటర్లు 52 మంది ఉన్నారు. జిల్లాలో 547 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయగా 57 మంది సెక్టార్ అధికారులను నియమించారు. ఎన్నికల సందర్బంగా కలెక్టరేట్‌లో పిర్యాదుల కోసం ఓ ప్రత్యే విబాగాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో బాగంగా సరిహద్దుల్లో నిరంతరం నిఘాను ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు.

## మహిళా సంక్షేమ పథకాలు బిజెపితో సాధ్యం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి




**మంథని - ప్రభాతవార్త:** దేశంలోని మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రధాని మోదీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో అడవిసోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామం నుండి 50 మంది మహిళలు వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రదాని మోదీ మహిళాశక్తిని ప్రపంచానికి తెలిసేవిధంగా చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. మంథని నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా బిజెపి కృషిచేస్తుందన్నారు. మంథని ప్రజలు మార్పుకోరుకుంటన్నారని అదేవిధంగా రాష్ట్రంలో బిజెపి అధికారలోకి రావాలని మహిళలలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. డ్వాక్రా గ్రూపులు, గ్యాస్ సబ్సిడీ, ఉచిత రేషన్ వంటి కేంద్ర పథకాలతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అద్యక్షురాలు బోసెల్లి మౌనిక, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, మండల అద్యక్షుడు రాజేందర్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, బిఎస్‌పి ఇంచార్జీ చిలువేరి సతీష్‌కుమార్, నాయకులు ఆరె ఓదెలు, సబ్బని సంతోష్,బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జుజన్ పటేల్, బోయిని నారాయణ, ఆర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం వికటించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విద్యార్థులు

- పరామర్శించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని జ్యోతిరావుపూలే బాలుర హాస్టల్‌లోని విద్యార్థులు ఆహారం వికటించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తునటువంటి భోజనం గురించి వివరాలను చికిత్స పొందుతున్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్‌లో ఆహారం వికటించి విద్యార్థులు అనారోగ్యంకు గురికావడం చాలా బాధాకరమన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు మంచి ఆహారం అందిస్తున్నామని భజన చేస్తుందని...మంచి ఆహారం అందిస్తే ఆహారం వికటించి విద్యార్థులు ఎందుకు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చేరారో తెలపాలని ప్రశ్నించారు. దూర ప్రాంతాల నుండి ప్రభుత్వ హాస్టల్‌లకు చదువు కోసం వస్తే ఇలాంటి భోజనం అందించి విద్యార్థులకు ఆసుత్రుల పాలు చేయడం సరికాదన్నారు. హాస్టల్‌లో అందరూ చిన్న చిన్న పిల్లలున్నారాని జరగరానిది ఏదైనా జరిగితే విద్యార్థుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. గొప్పలు చెప్పడం కాదు ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్‌లో నాణ్యమైన ఆహరం విద్యార్థులకు అందించాలని అలాగే దీనికి కారణమైన వారిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, మల్లాపూర్ మండల మాజీ జడ్పిటిసి జలపతిరెడ్డి, రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, కంబ సురేష్, సోమిడి శివ, మల్లాపూర్ ఎంపిటిసి మల్లయ్య, కోటగిరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరీ ఫైర్ వితరణ



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించుటకు గాను దివంగత అనగోని మల్లయ్య గారి స్మారకార్థం 20వేల రూపాయల విలువ గల వాటర్ ప్యూరీ ఫైర్ ఆర్ఓను బహుమతిగా అందజేసి తమ ఔదార్యాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి ప్రారంభించి విద్యార్థులకు త్రాగునీరు అందించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు అందరు చిన్న పిల్లలే కావడం వారి ఆరోగ్యం దృష్ట్యా ఈ ప్యూరీ ఫైర్ పాఠశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు బండ నర్సింహారెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ మర్రి రాజులు అంటు వితరణ చేసిన అనగోని వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చీల పద్మ, అనగోని నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## సద్భావన స్ఫూర్తి అవార్డు అందుకున్న బొడ్డు రాజేష్



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** సద్భావన ఫోరమ్ కరీంనగర్ 5వ వార్షికోత్సాన్ని పురస్కరించుకుని, జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ఆత్మీయ సద్భావన స్ఫూర్తి అవార్డు 2023ను కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో మల్లాపూర్ మండలానికి చెందిన సామాజిక సేవకుడైన బొడ్డు రాజేష్‌కు అందజేశారు. కాగా బొడ్డు రాజేష్ చిన్న నాటి నుండే యువజన సంఘం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ 18వ ఏటా మననేస్తాం, స్వచ్ఛంధ సంస్థను స్థాపించి విద్యా, వైద్య, కళలు, రక్తదానం, అవయవదానం లాంటి కార్యక్రమాలు నిర్వహించి పలు జాతీయ అవార్డులు కూడా సేవలను గుర్తించి అవార్డు అందించారు. ఈ మేరకు రాజేష్ మాట్లాడుతూ ఇట్టి అవార్డుకు ఎంపిక చేసిన అధ్యక్షుడు ఎ.కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ మాజిద్ ఆలీ, కరీంనగర్ కార్పొరేటర్ కడకుంట్ల మహేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గృహలక్ష్మి లబ్దిదారులపై జిల్లా పంచాయతీ అధికారి విచారణ

- ఆరుగురు లబ్దిదారుల తొలగింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఎంపికయిన గృహలక్ష్మి లబ్దిదారులపై జిల్లా పంచాయతీ అదికారి రవీందర్ మంగళవారం విచారణ జరిపారు. గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక జాబితాను పరిశీలించారు. మండల కేంద్రంలో అనర్హులకు గృహలక్ష్మి పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేశారన్న ఆరోపణలపై పంచాయతీ అధికారి లబ్దిదారుల జాబితను పరిశీలించారు. ఎంపికయిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల కేంద్రంలో ఎంపికయిన నల్గురు లబ్దిదారులు, మండల పరిధిలోని ముస్తాఫనగర్ గ్రామంలో ఇరువురు లబ్దిదారులను తొలగించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఆకట్టుకున్న ప్రాజెక్ట్‌ల ప్రదర్శన, ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ అవార్డుల ప్రధానోత్సవం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మంగళవారం పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస ప్రదర్శన ఇంటర్ పిబిఎల్ ముగింపు వేడుకలలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు ముఖ్యఅతిధిగా పాల్గొని, ప్రాజెక్టుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత పాఠశాలలో విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతలను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతి సంవత్సరం ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసనను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 2022-23 విద్యాసంవత్సరానికి అన్ని పారమిత పాఠశాలలో గత ఫిబ్రవరి మాసంలో 3000 మంది విద్యార్థులతో 400 గ్రూపులుగా తమ తమ పరిశోధనలు ప్రదర్శించగా అందులో 40 గ్రూపులు మంచి ప్రదర్శనను చూపించాయి. తరువాత ఏప్రిల్ మాసంలో నిర్వహించిన చివరి పోటీలో 40 గ్రూపులు పాల్గొనగా 60 మంది విద్యార్థులతో కూడిన 12 గ్రూపులు 2022-23 సంవత్సరానికి పిబిఎల్ అవార్డు విజేతలుగా గుర్తించారు. అవార్డులు పొందిన బెస్ట్ ప్రాజెక్ట్‌లు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, డైరెక్టర్, సైంటిస్ట్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం కరీంనగర్ డాక్టర్ మంజులత, మండల విద్యాధికారి మదుసూధనాచారి, పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, విజేతలకకు అవార్డులు, సర్టిఫికెట్‌లు ఇచ్చి విద్యార్థులను సత్కరించారు. అలాగే పిబిఎల్



పుస్తక శీర్షికతో పీబీఎల్ ఇయర్ బుక్ 2022-23 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, బాలాజీ, ఎం.శ్రీకర్, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, పిబిఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పిబిఎల్ సమన్వయ కర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతుల సంఘటిత శక్తిగా ఎదగాలి

**- కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ పి.సుగుణాకర్‌రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రైతుల పేదరికనికి, వెనుకబాటుకు ప్రధాన కారణం వారు సంఘటితంగా లేకపోవడం వలన రైతులు సహకార సంఘాలు లేదా ఎఫ్‌పీఓలుగా సంఘటితమైనప్పుడే ఆర్థికంగా ఎదుగుతారని, ప్రభుత్వాలు కూడా రైతు సమస్యలకు ప్రాధాన్యతనిస్తాయని, అందువలన రైతులంతా సంఘటిత శక్తిగా ఏర్పాటు కావాలని, రెండో రోజు కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ పి.సుగుణాకర్‌రావు రైతులకు పిలుపునిచ్చారు. కేవలం పంటలు పండించడం వరకు మాత్రమే పరిమితం అవటం వలన రైతు కష్టాలలో పడుతున్నారని, పంట ఉత్పత్తులతో పాటు, పశుపోషణ, కూరగాయలు, పండ్ల తోటాలను పెంచడం లాంటి చర్యలతో రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు వ్యవసాయ ప్రదర్శనలతో రైతులకు అనేక విషయాలపై అవగాహన కలిగించే వారని, కానీ ఇప్పుడు కిసాన్ జాగరణ్ కిసాన్ గ్రామీణ మేళా ద్వారా కొత్త పద్ధతులు, యంత్రాలు, పనిముట్లు రైతులకు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ అధికారి మనోహర్ రెడ్డి, (కేవీఐసీ) ఖాదీ గ్రామీణ పరిశ్రమలరాష్ట్ర డైరెక్టర్ జి.నారాయణరావు, గ్రామీణ భారతి అధ్యక్షులు రాజా రెడ్డి, ప్రభుత్వ పశు వైద్య కళాశాల డీన్ మాధవరావు, డాక్టర్ అనిత, డాక్టర్ సంతోషి, కేవీకే శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, ఉత్తమ రైతుల వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, మంజీర సంస్థ ప్రతినిధి ఉదయ భాస్కర్, బీజేపీ నాయకులు మల్లేశం యాదవ్, సునీల్‌రావు, దుర్గ మారుతి, ఆనంద్, మొలుగూరి కిషోర్, లక్ష్మణ్, మునీర్ ఖాన్, నరసింహారెడ్డి, జితేందర్ రెడ్డి, బలరాం సింఘ్, అంజి, ఎఫ్‌పీఓ అధ్యక్షులు కమలాకర్‌రావు, వెంకట్ రెడ్డి, శంకరయ్య, పురుషోత్తం రావు, బాపురెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# రియలైజేషన్ సైన్స్, నెంబర్ ప్లేట్ టాంపరింగ్‌లపై స్పెషల్ డ్రైవ్

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** నవంబర్ నెలలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ సీపీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి మొహ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్స్ పర్స రమేష్, కరీముల్ల ఖాన్, ఆర్ఎస్ఐ రాజు, సాగర్, సిబ్బందితో కరీంనగర్ పట్టణంలో నాకా బండి నిర్వహించి రియలైజేషన్ సైన్స్, నెంబర్ ప్లేట్ టాంపరింగ్ వాహనాలపై వెహికిల్ చెకింగ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ టాంపరింగ్, సౌండ్ పొల్యూషన్, వెహికిల్స్‌పై ఉన్న ఈ చల్లన్స్‌ను సుమారు(127) వెహికల్స్‌ను అన్‌లైన్ ద్వారా జరిమానా కట్టివ్వడం జరిగింది. నెంబర్ ప్లేట్ టాంపరింగ్, సౌండ్ పొల్యూషన్ ఉన్నచో కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ మొహ్మద్ సర్వర్ హెచ్చరించడం జరిగింది. ట్రాఫిక్ ఏసీపీ మొహ్మద్ సర్వర్ మాట్లాడుతూ.. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదని, సైలెన్సర్‌లు మార్చి ధ్వని కాలుష్యానికి కారకులు కావద్దని, రాంగ్ రూటులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓట్లు, సీట్ల రాజకీయాలు తప్ప అభివృద్ధి, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా అవినీతి రహిత పాలనే ధ్యేయంగా నేతాజీ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేయబోతున్నామని, మూడు పార్టీలకు గట్టి పోటీ ఇస్తామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో మూడు పార్టీలకు అవకాశం ఇచ్చారని, నేతాజీ ఆశయాలతో ముందుకు వస్తున్న ఫార్వార్డ్ బ్లాక్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. 2018లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మళ్లీ ప్రజల ముందుకు వస్తున్న బూర్జువా రాజకీయ పార్టీలను తరిమికొట్టాలని జోజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, పెద్దెళ్లి శేఖర్, కరీంనగర్ జిల్లా నాయకులు పులిమాటి సంతోష్‌కుమార్, శంకర్ కురవెల్లి టీయుసీసీ జిల్లా కన్వీనర్, గొల్లపల్లి ప్రశాంత్ కుమార్ ఏఐవైఎల్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు బతుకమ్మ-దసరా ధమాకా

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణీకులకు ప్రకటించిన గిఫ్ట్ స్కీంకు విశేష ఆదరణ లభించడంతో అదే తరహాలో దరా పండుగకు కూడా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణీకులకు మరోసారి ఆర్టీసీ సంస్థ గిఫ్ట్ స్కీంను ప్రకటించిందని కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఎన్.సుచరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు మళ్లీ 28 నుండి 30 తేదీల్లో టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారందరూ తమ ప్రయాణము పూర్తయ్యక టికెట్ వెనకాల వారి పేరు, వారి ఫోన్ నెంబర్ వ్రాసి వాటిని బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లలో వేయాలి. ఈ సారి లక్కీ డ్రాలో పురుష ప్రయాణీకులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశం సంస్థ కల్పించింది. ప్రతి రీజియన్‌లో పురుషులు, మహిళా ప్రయాణీకులకు వేరువేరుగా ఏర్పాటు చేయనున్న లక్కీ డ్రా బాక్స్‌ల నుండి ప్రతి రీజియన్‌లో 5 గురు మహిళా ప్రయాణీకులు, 5 గురు పురుష ప్రయాణీకులు చొప్పున 11 రీజియన్‌ల నండి 110 మంది ప్రయాణీకులకు బహుమతుల ప్రదానం చేయబడుతుంది. ప్రతి ఒక్క లక్కీ డ్రా విజేతకు రూ.9,900 బహుమతి ఇవ్వబడుతుంది. పైన తేదీలలో ప్రయాణానికి గాను ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ౹్రపయాణీకులు కూడా దీనికి అర్హులే అని తెలిపారు. కావున ప్రయాణీకులు ఈ అవకాశమును వినియోగించుకొని, ప్రయాణముతో పాటు బహుమతులు కూడా గెలుచుకోవాలని కోరారు.

## కరీంనగర్ వార్త

# శివాని క్యాంపస్ డ్రైవ్‌కు అనూహ్యస్పందన



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ మంకమ్మతోటలోని శివాని డిగ్రీ పీజీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌కు శివాని కళాశాల విద్యార్థులతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చింది. 600 మంది విద్యార్థులు డ్రైవ్‌లో పాల్గొనగా 186 మంది విద్యార్థులను 15 కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. కంపెనీలకు చెందిన హెచ్ఆర్‌ల ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధుల సమక్షంలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలు కళాశాల డైరెక్టర్లు ఎర్రంశెట్టి మునిందర్, సిరిపురం ప్రసాద్‌లు అందజేశారు. ఉద్యోగ నియామకం కాబడిన విద్యార్థులు వెంటనే ఆయా కంపెనీలలో జాయిన్ కావాలని డ్రైవ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి అశోక్ తెలిపారు. శాతవాహన విద్యాలయం పాలకమండలి సభ్యులు వంగపల్లి ఉమాదేవి సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. కళాశాలలో ప్రతి సంవత్సరం రెండు, మూడుసార్లు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం వల్ల ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, కంపెనీల నియామక ప్రతినిధులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలపై కొత్త జయపాల్‌రెడ్డి విస్తృత ప్రచారం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో కాంగ్రెస్ నాయకుడు కొత్త జయపాల్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం కరీంనగర్ ఎల్ఎండి కట్టపై ప్రచారాన్ని నిర్వహించారు. డ్యాంపై వాకర్స్‌ను పలకరిస్తూ కాంగ్రెస్ ప్రకటించిన హామీలను వివరిస్తూ వారికి అవగాహన కలిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ, భవిష్యత్తులో వాటిని పరిష్కరిస్తామంటూ భరోసా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వావేనని తెలిపారు. మరో 100 రోజుల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక మంత్రి శంకుస్థాపనలు చేసిన పనులను మళ్ళీ ప్రారంభోత్సవాలు చేస్తూ హడావిడి చేస్తున్నారని మండిపడ్డారు. అంగు, ఆర్బటాలు తప్ప కరీంనగర్‌కు గంగుల చేసిందేమి లేదంటూ ఫైర్ అయ్యారు. ఎన్నికలు రాగానే గంగుల కమలాకర్ అభివృద్ధి అంటూ పబ్లిసిటీ చేసుకుంటున్నాడని, ఇదంతా కేవలం ఎన్నికల స్టంటెనని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఇవన్నీ గమనించాలని కోరారు. కాంగ్రెస్‌కు అవకాశామిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, కొత్త జయపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# మహిళకు పెద్దన్న సిఎం కెసిఆర్

**- పట్టణంలో 3722 మందికి డబుల్ ఇండ్ల మంజూరు**
**- ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
మహిళలకు పెద్దన్న సిఎం కెసిఆర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 13వ వార్డుకు చెందిన 20 మంది ఆడబిడ్డలు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరైన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను బిఆర్ఎస పార్టీ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలి పారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లా డుతూ ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతు న్నాయని అన్నారు. మహిళల కోసం బిడి,ఒంటరి మహిళ పెన్షన్‌లు,షీటీమ్స్ , కెసిఆర్ కిట్,ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ,డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి, ఇలా అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డల కోసం చేపట్టడం జరిగిందన్నారు.ఇండ్లు రానీ నిరుపేదలు అధైర్య పడవద్దని ఇంకా 800 ఇండ్ల పంపిణీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సూఫీ,శరత్‌రావు, వంశీబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ కు రూ. 25వేలు అందించిన వైద్యులు శ్రీనివాస్



జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్వర్ణోత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణానికి చెందిన నేత్రవైద్య నిపుణులు, జమ్మికుంట ఆవాస విద్యాలయం సమితి అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛందంగా రూ. 25వేలు అందజేశారు. 1973లో స్థాపించబడి గత 50 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్ది ఈనెల 18న ఈ శిశు మందిర్ స్వర్ణోత్సవ కార్యక్రమం జరుపుకోబోతున్నదని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా నాకు ఈ విద్యాలయంతో అనుబంధము ఉన్నదని అన్నారు. అంతేకాకుండా నేను గత 10 సంవత్సరాలుగా ఈ పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శిగా సేవలు అందించే అదృష్టం నాకు కలిగిందన్నారు. లాభాపేక్ష లేని సంస్కార కేంద్రాలైన శిశుమందిరాలు దిగ్విజయంగా నడవడానికి గల ముఖ్య కారణం సమాజ సహాయ సహకారాలేనని అన్నారు. ఇక ముందు కూడా పోషకులు, హితైశులు, దాతలు మన శివుమందిరాలను ఆదరించి పోషిస్తారని ఆశిస్తున్నారని తెలిపారు.

## సిరిసేడులో చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసిన పోలీసులు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసినందున రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం విధితమే. సోమవారం రాత్రి కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసీపి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గల ఎల్లమ్మగుడి వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎలాంటి నగదు, మద్యం బాటిళ్లు దొరకలేదని ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్, ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూ విజన్ పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జమ్మికుంట, ప్రభాత వార్త:



న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని పిట్టలవాడ లోని జెరూషాలెం ఫైర్ చర్చ్ దగ్గర ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాస్టర్ వరికిల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎం.జ్యోతి బాబు, కార్యదర్శిగా పాస్టర్ డి. జాన్ ప్రసాద్, ఉప కార్యదర్శిగా పాస్టర్ కె. సిమోన్ బాబు, ట్రెజరర్ గా పాస్టర్ పి. పీటర్, జాయింట్ ట్రెజరర్ గా బ్రదర్ ఎన్ మార్క్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే సతీమణి రాధిక పట్టణంలో ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి రాధిక వెంట స్థానిక కౌన్సిలర్ అల్లే గంగ సాగర్,మహిళ కౌన్సిలర్‌లు,బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపెల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లిలోని స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులతో మంగళవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి,ధర్మారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాక్షులు నర్సాగౌడ్,వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపిటిసిలు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## వాగేశ్వరీలో అంతర్జాతీయ మానసిక ఆరోగ్యదినోత్సవం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండల పరిధిలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మానసికా ఆరోగ్యదినోత్సవాన్ని అక్టోబర్ 10 న చల్మెడ ఆనందరావు హాస్పిటల్ వైద్యబృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లుగా కళాశాల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగాంగ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాదిపతి డా. రాజమౌళి,సైక్రియాట్రి విభాగాదిపతి డా.పవన్ కుమార్ గార్లు మాట్లాడుతూ శరీర ఆరోగ్యం వలనే,మానసిక ఆరోగ్యంను కాపాడుకొవడం ప్రతి పౌరుని భాద్యత అని తెలియజేశారు.అంతేకాకుండా వివిద కార్యక్రమాల ద్వారా మానసిక ఆరోగ్యం కాపాడుకొనుటకు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలవాట్లను నేర్పించటంజరిగింది.అనంతరం కళాశాల ప్రధానకార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆరోగ్య సూచనలు పాటిస్తూ,సమాజానికి అవగాహన కల్పించే వారిగా ఎదగాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎమ్ .శ్రీనివాసర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక స్థైర్యం కలిగి,ప్రతి విషయంలో పూర్తి జాగ్రత్త,మంచి ఆలోచనలు కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా. గంద్ర శ్రీనివాస్‌రెడ్డి,సంయుక్త కార్యదర్శి డా.డి.శ్రీనివాస్ రెడ్డి,సి.హెచ్ ప్రకాష్ రెడ్డి,వినోద్‌కుమార్,ప్రిన్సిపాల్ యం శ్రీనివాస్‌రెడ్డి,డా.జి శ్రవన్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం అధ్యక్షులు మొగిలిచర్ల రాంబాబు, ఉపాధ్యక్షులు మొగిలిచర్ల మొగిళి, ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల ప్రశాంత్, కోశాధికారి మొగిలిచర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, సభ్యులు మొగిలిచర్ల రాజేందర్, మొగిలిచర్ల రాకేష్, మొగిలిచర్ల అశోక్, అనిల్, గౌరవ అధ్యక్షులుగా మొగిలిచర్ల కుమారస్వామి, మొగిలిచర్ల వీరస్వామిలను, సలహాదారులుగా మొగిలిచర్ల వీరస్వామి, మొగిలిచర్ల సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గాను సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తను సంఘంనకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా కృషి చేసి సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిన్నాన్న,శరత్‌రెడ్డి తండ్రి నరసింహారెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అలాగే జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట్‌కు చెందిన ధ్యాగాల ధర్మరాజు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట 10వ వార్డు నాయకులు,తదితరులున్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి

**- అధికార పార్టీలో మొదలైన అలజడి**
**- ప్రజా దీవెన యాత్రలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ప్రజల కోసం రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తాయని రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఈ విషయాన్ని గమనించిన అధికార పార్టీలో అలజడి మొదలైందని ఆయన అన్నారు. రామగుండం నియోజక వర్గంలో ప్రజా దీవెన పేరుతో ఇల్లు ఇల్లు తిరుగుతున్న ప్రజా దీవెన యాత్రలో భాగంగా మంగళవారం 5వ రోజు జవహర్ నగర్, తిలక్ నగర్ ఏరియాలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షతో కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చేవి మహిళలకు ఒకరకమైన వరాలు అని, అందులో గ్యాస్ కేవలం 500 రూపాయలకే, ప్రతి నెల కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, అలాగే రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పిస్తుందని ఆయన తెలిపారు. రైతు బంధు ప్రస్తుతం 10వేల రూపాయల నుంచి 15వేల రూపాయలకు పెంచాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి పది లక్షల రూపాయల ఎడ్యూకేషన్ లోన్ సౌకర్యం కల్పిస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం కూడా పది లక్షల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు. రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగుల కల సాకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇస్తుందని రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన ప్రజా దీవెన యాత్ర మంగళవారం 5వ రోజుకు చేరుకుంది. కార్పొరేషన్ పరిధిలోని 33, 32, 44వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు మారుపాక శంకర్, మెంటం ఉదయ్ రాజ్, కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, డివిజన్ అధ్యక్షులు సిరిపురం మహేష్ ఆధ్వర్యంలో పరుశ రాంనగర్, జవహర్ నగర్, ఎల్‌బినగర్, రమేష్ నగర్, తిలక్ నగర్ చౌరస్తా వరకు దారి పొడవునా ఉన్న ప్రజల్ని పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ యాత్ర కొనసాగింది. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలైన ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం, మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ అంటూ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ ప్రజలను గోస పెట్టిన ప్రభుత్వానికి ఘోరీ కట్టాలని అన్నారు. ఈపాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ, బిసి, మహిళా, యువజన, కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణకు సిఎం కెసిఆర్ పాలనే శ్రీ రామరక్ష

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణకు సిఎం కెసిఆర్ పాలనే శ్రీ రామరక్ష అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మాజీ కౌన్సెలర్ ఆకుల సత్యనారాయణ, 12వ డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూసాల రంజిత్ కుమార్ సోమవారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చందర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో, రాష్ట్రంలో బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, నమ్మిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బిఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై , నాయకత్వంపై నమ్మకాన్ని కోల్పోయిన పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతుంటే అమ్ముడు పోతున్నారని ఆరోపణలు చేస్తూ, వారిని అవమాన పరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి తీరు మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో తిరుగుబాటు తప్పదని, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ మూల విజయా రెడ్డి, కో



ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, బొడ్డు రవీందర్, తోడేటి శంకర్ గౌడ్, అచ్చ వేణు, మెతుకు దేవరాజ్, చిప్ప రాజేశం, కలువల సంజీవ్ తదితరులున్నారు.

# 52వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 52వ జోనల్



మైన్స్ రెస్క్యూ పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఆర్జీ 2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్ 1 ఉమేష్ ఎం.సావర్కర్ హాజరయ్యారు. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్ మరో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా డిఎంఎస్ హెచ్‌ఆర్ 2 ఎన్.నాగేశ్వర్ రావు, ఎడిఎంఎస్ (ఓహెచ్) డాక్టర్ జార్జ్ జాన్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 3 జ్ఞానేశ్వర్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 2 బానోతు వెంకన్న, డిడిఎంఎస్ నెల్లూర్ కె.అప్పల నాయుడు, డిడిఎంఎస్ మెకానికల్ దిలీప్ కుమార్, డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 1 సనత్ కుమార్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 2 ప్రేమ్‌కుమార్, డిడిఎంఎస్ హెచ్‌ఆర్ 1 కలమలేష్ కుమార్ వర్మ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పాల్గొన్న సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్ 1 ఉమేష్ ఎం.సావర్కర్ ముందుగా రెస్క్యూ పతాకాన్ని ఎగురవేసి, రెస్క్యూ టీం సభ్యుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించి, పోటీలు డిక్లేర్ చేశారు. రెస్క్యూ ఈవెంట్స్ జిడికె 7ఎల్ఇపి మైన్‌లో జరుగుతున్నాయి. ఫస్టయిడ్‌కు సంబంధించిన టెస్ట్‌లు మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో నిర్వహించచడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎఎల్‌పిలో జరిగిన ప్రమాదంలో రెస్క్యూ విధులు నిర్వహించిన రెస్క్యూ సిబ్బందిని అభినందిస్తూ, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు అయిలి శ్రీనివాస్, కె.రాజ్‌కుమార్, దావు రమేష్, ధర్మపురి, టి.రాజారెడ్డి, యాదగిరి సత్తయ్య, సల్ల రాజేందర్, విశ్వనాథ్, రాజు, కె.వీరాసా ్వమి, ఉదయ్ కుమార్, ఎస్.మల్లేష్, జి.రాములు, సిఎంఓఎఐ



అధ్యక్షులు జక్కం రమేష్, జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్య నారాయణ, జిఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు, ఎఎల్‌పి జిఎం వెంకటేశ్వర్లు, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య, జిఎం సేఫ్టీ బిపిఎ రీజియన్ కెహెచ్‌ఎన్ గుప్తా, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ ఆఫీసర్స్, ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మెరుగైన ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**- సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మెరుగైన ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సూచించారు. మంగళవారం డైరెక్టర్ ఎన్‌వికె.శ్రీనివాస్ సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్య నారాయణతో కలిసి ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఓసిపి 3 వ్యూ పాయింట్ నుంచి సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. అనంతరం గనికి కేటాయించిన లక్ష్యాలు, అందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. బొగ్గు ఉత్పత్తి సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు అన్నారు. అనంతరం డ్రాగ్ లైన్ వద్ద పని స్థలాలను పరిశీలించి, ఆఫ్ లోడింగ్‌లో వేగవంతంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. యంత్రాల పూర్తి గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని వారు అన్నారు. వారి వెంట ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ మెనేజర్ డి.రమేష్, సర్వే అధికారి నర్సింగ రావు, డ్రాగ్‌లైన్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## ఉచిత మెగా గుండె వైద్య శిబిరంను ప్రారంభించిన జువ్వాడి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని సాయిశ్రీనివాస హాస్పిటల్ 24వ వార్షికోత్సవం సందర్భంగా డా.బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా గుండె వైద్య శిబిరంను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం ప్రారంభించారు. ఇట్టి వైద్య శిబిరంలో డా.సాయిరవి శంకర్ ప్రజలకు గుండె సంబంధితా వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.బిఆర్ బెజ్జారపు శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, ఆఫీజ్, రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, ఇల్లెందుల రాజు, కొమ్ముల సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్, ప్రశాంత్, సాగర్, సుజాత, మనీషా, నిత్య, రాజు, సాయన్న, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి జన గర్జన సభకు తరలిన నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ ముఖ్య నేత, దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లా పర్యటన భాగంగా కుమ్రం భీం జిల్లా నుండి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మంగళవారం ఉదయం ర్యాలీగా బస్సుల్లో బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా పర్యటనలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాయకులు, కార్యకర్తల్లో జోష్ ఏర్పడిందన్నారు. ఎన్నికల కోడ్ అమలు తర్వాత తొలి భ నిర్వహిస్తుండటం ఈ సభకు జాతీయ నాయకులు రావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతట సర్వత్రా ఉత్కంఠ నెలకొందన్నారు. ఈ సభకు మంచిర్యాల, నిర్మల్ నుండి అలాగే ఎన్నిక జిల్లా నుండి ప్రజలు భారీగా తరలి వస్తుండడంతో ఆదిలాబాద్ జన గర్జన జనసంద్రంతో నింటడం ఖాయమన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు అండగా నిలుస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. దేశంలో ఎక్కడా లేని పథకాలను సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసి ప్రతి నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపారన్నారు.



నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం వేలాది కోట్ల వెచ్చించిందన్నారు. అధికారం కోసం మాయ మాటలు చెబు తారని నమ్మి ఓటేస్తే మోస పోతామన్నారు. రాబో యేది బిఆర్ఎస్ ప్రభుత్వమే నని పెద్దపల్లిలో ఎగిరేది సైతం గులాబీ జెండా మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,కో ఆప్షన్ ఇబ్రహీం,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,ఎంపీటీసీ సువర్ణ చంద్రు, ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు,నూనెటి కుమార్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు మానస,బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మానాలలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

**మల్యాల, ప్రభాత వార్త:**
చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం మంగళవారం మండలంలోని మానాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫి, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, ముత్యంపేట



మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు గంగాధర్, సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, లక్ష్మణాచారి, మల్లయ్య, మల్లేశం, సంజీవ్, బుచ్చిరెడ్డి, శ్రావణ్, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఓదెల మండల అధ్యక్షులుగా రేగుల స్వామి


**ఓదెల, ప్రభాత వార్త:**



ఎమ్మార్పీఎస్ ఓదెల మండల అధ్యక్షులుగా రేగుల స్వామి మంగళవారం నియామకం అయ్యారు. ఓదెల మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఎమ్మార్పీఎస్ (టిఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి కొంద్ర శంకర్ మాదిగ హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మార్పీ ఎస్ (టిఎస్) ఆధ్వర్యంలో జరిగే ఛలో ఇందిరాపార్క్ నవంబర్ 23న మాదిగల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఓదెల మండల అధ్యక్షులుగా రేగుల స్వామి ని నియామిస్తూ నియామక ఉత్తర్వులను అందజేశారు. యుద్ధభేరి మహా సభను విజయ వంతం చేయడానికి ఓదెల మండలం నుంచి నాయకులను, కార్యకర్తలను తరలించి విజయ వంతం చేస్తానని, నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే 29న ఎమ్మార్పీఎస్ (టిఎస్) ఆధ్వర్యంలో జరిగే నియోజకవర్గ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెరుక నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జీ కొంద్ర నాగరాజు మాదిగ, నాయకులు రాచర్ల రాజేశం, కొంద్ర వెంకటేశం, రాచర్ల ఓదెలు, మేకల సతీష్, పులిపాక సంకీర్త్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దాసరిని సన్మానించిన ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం ధర్మకర్తలు

**ఓదెల, ప్రభాత వార్త:**
పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి రెండవసారి ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం పాలకమండలి ఏర్పాటు చేశారు. కాగా ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యేకి గజమాల వేసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి ఆలయ ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలియ



జేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, పాలకమండలి సభ్యులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, బత్తుల రమేష్, కనికి రెడ్డి సతీష్, ఆరెల్లి మొండయ్య, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, పరిపాటి మహేందర్ రెడ్డి, దాసరి రాజన్న, గంప కిషోర్, చింతం మొగిళి, రాపర్తి మల్లేష్, రౌతు స్వర్ణలత, మూడెత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్

## అభినందించి, సన్మానించిన జడ్పీటీసీ గీకురు రవీందర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త**
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మంగళవారం రోజున జరిగిన ఎన్నికల్లో గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెంది గట్టు శ్రీనివాస్ ఎన్నిక అయినట్లు నిర్వహణ అధికారి కర్ణన్ కుమార్ తెలిపారు. ఇందులో ఉపాధ్యక్షులుగా బొల్లి రాజయ్య, కార్యదర్శిగా కూన ముత్తయ్యతో బాటుగా డైరెక్టర్లుగా కూడా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సహకార సంఘ కమిటీ సభ్యులను మండల జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని జడ్పీటీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## టిడిపి పట్టణశాఖ అధ్యక్షునిగా పిట్టల సాగర్

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి తెలుగుదేశం పార్టీ పట్టణశాఖ అధ్యక్షునిగా పిట్టల సాగర్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జంగం అంజయ్య నియామక పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని అన్ని వార్డులలో తెలుగుదేశం పార్టీ కమిటీలను వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గతంలో చొప్పదండి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉందని పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పిట్టల సాగర్‌ను కోరారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన పిట్టల సాగర్ మాట్లాడుతూ పట్టణంలోని 14 వార్డులలో పార్టీ కమిటీలను పూర్తి చేసి రానున్న శాసన సభ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ దామెర సత్యం, సీనియర్ నాయకులు నెల్లి కనుకయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అబ్బాపూర్‌లో కురుమ సంఘము గ్రామ కమిటీ ఎన్నిక

**జూలపల్లి,ప్రభాతవార్త :**



కురుమ సంఘము కమిటీ ఎన్నిక,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో కురుమ సంఘం గ్రామ కమిటీని నియమించారు. ఈ నియమకంలో కురుమ సంఘ అధ్యక్షులుగా జంగం రాజుమల్లు,ఉపాధ్యక్షులు కంబల్ల చిన్న లింగయ్య, ప్రధాన కార్యదర్శి కచ్చు చిన్న మహంకాళి,క్యాషియర్ కచ్చు శంకర్,సలహాదారుడు పెద్ద సతీష్,కార్యవర్గ సభ్యులు కంబల్ల కవిత,జంగం కనకమ్మ,భూమల నరేస్,బైర తరుపతి,ఒరుగల స్వామి,నరేష్,భూమల ఐలయ్య,నిట్టు రమేష్,కంబాల భూమయ్య, అమరగొండ ఐలయ్య, భూమల పోషాలు,శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఎన్నికైన సభ్యులు సంఘ నియమానికి కట్టుబడి సంఘ బాధ్యతలను నిర్వరిస్తూ,సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు,సంఘ నాయకులు,తదితరలు పాల్గొన్నారు.

## భారాసలో భారీగా చేరికలు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**
భారాస ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నచ్చే తమ పార్టీలో చేరుతున్నారని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పి చైర్మన్ నివాసంలో రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామపంచాయతీ రేగుల గూడ నుండి 50 మంది భారాసలో చేరారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం జడ్పి చైర్మన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోను తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెయగాండ్ల కృష్ణ, పోతు రాజుల భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు

**చందుర్తి, ప్రభాతవార్త.**

తెలంగాణలో అసెంబ్లీకి ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి రాగా మంగళవారం చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన ఫ్లెక్సీలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గల తెలంగాణ తల్లి విగ్రహంతోపాటు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాల తలలకు గ్రామ పంచాయతీ సిబ్బంది మాస్కులు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రాలను తొలగించారు.



# బిఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారిలో బొంకూరి రాజయ్య, బొంకూరి మధునయ్య, బొంకూరి శంకరయ్య, బొంకూరి కనకయ్య, గజ్జెల శ్రీకాంత్, గజ్జెల మల్లయ్య, బొంకూరి అర్జున్, చాట్ల బిక్షపతి, బొంకూరి పర్వతాలు,చాట్ల మధూకర్, బొంకూరి గట్టయ్య, మాచర్ల శ్రీను, బొంకూరి లక్ష్మణ్, సుద్దాల సంపత్‌లున్నారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారిస్రవంతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గంగ కొమ్ము రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు అంబటి చైతన్య,



బొంకూరి శ్యాం, బొడ్డుపల్లి సాయి, ఉత్కం ప్రదీప్, బొంకూరి సంపత్, బొంకూరి సందీప్, చాట్ల కిష్టస్వామి, గజ్జెల కుమార్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం... ఎవరి ఆరోగ్యం వారి చేతుల్లోనే...

– చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మీ నర్సింహ రావు

**వేములవాడ, ప్రభాతవార్త.**



ఎవరి ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉంటుందని, మనుషులు ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని చల్మెడ ఆనంద రావు వైద్య విజ్ఞాన సంస్థల చైర్మన్ చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు స్పష్టం చేశారు. జిల్లా వికాస తరంగిణి, చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థలు కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మీ నర్సింహ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంప్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామంలో తమ వైద్య సిబ్బంది 1179 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేయగా, 141 మందికి బిపి, మరికొంత మందికి షుగర్, ఇంకొంత మందికి వివిధ రకాల రుగ్మతలతో బాధ పడుతున్నట్లు తెలిపారు. షుగర్ వస్తే భయపడాల్సిన పని లేదని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే షుగర్‌ను నివారించవచ్చని సూచించారు. దేవుడిచ్చిన శక్తితో, ప్రజల ఆశీర్వాదాలతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, బ్రతికున్నంత కాలం ఈ సేవా కార్యక్రమాలు ఇలానే కొనసాగుతాయని స్పష్టం చేశారు. అంతకు ముందు గ్రామాన్ని చేరుకున్న చల్మెడ గ్రామ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం అనంతరం గ్రామానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు చల్మెడకు పుష్ప గుచ్ఛం అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండ మల్లేశం యాదవ్, జడ్పిటిసి ఏశవాణి తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, ఎఎంసి వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, సర్పంచ్‌లు పెండ్యాల తిరుపతి, మల్లేశం, జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంద్రయ్య, నాయకులుపెండ్యాల శంకర్, అంజనీ కుమార్, సోమినేని బాలు, ఈర్యా నాయక్‌లతోపాటు అన్ని కుల సంఘాల అధ్యక్షులు, వార్డు సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుల బైండోవర్

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలంలో అనుమతి లేకుండా మద్యాన్ని విక్రయిస్తున్న 26 మంది బెల్ట్ షాపు నిర్వాహకులను మంగళవారం తహశీల్దార్ శ్రీనివాస్ ముందు ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని గ్రామాల్లో అనుమతి లేకుండా మద్యం విక్రయాలు కొనసాగించవద్దని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చివరిభూములకందని సాగర్ నీరు

**నడిగూడెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రభుత్వం వరిపైర్లు ఎండిపోకుండా ఉండేందుకు సాగర్ నీరు విడుదల చేసినప్పటికీ చివరి భూములకు అందడం లేదు. సాగర్ ఎడమ కాల్వలో నీటి మట్టం స్థాయి తక్కువగా ఉండడంతో హైలెవల్ పొలాలకు నీరు చేరడం లేదు. దీంతో వరిపైర్లు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సాగర్ ఎడమ కాల్వ కింద ఎంతో మంది రైతులు వానాకాలం వరి సాగు చేశారు. వర్షాలు కురవకపోవడంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు నీరు విడుదల చేసినప్పటికీ చివరి భూముల రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎత్తిపోతల పథకాల కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. సాగర్ నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గి నష్టపోతామని రైతులు వాపోతున్నారు. సాగర్ ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడంతో ఎడమకాల్వలో నీటి మట్టం తగ్గింది. దీంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. నీటి సామర్థ్యాన్ని పెంచి చివరి భూములకు నీరందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఆర్ఎంపీ అధ్యక్షుడిగా వెలిద వెంకటప్పచారి

**మునగాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

మునగాల కేంద్రంలోని హరిరైస్ మిల్లు ఆవరణంలో మంగళవారం జరిగిన తెలంగాణ ఆర్ఎంపీ పీఎంపీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మునగాల మండలానికి సంబంధించిన ఆర్ఎంపీ, పీఎంపీలు 40 మంది పాల్గొన్నారు. వారి సమక్షంలో మునగాల మండలానికి చెందిన ఆర్ఎంపీ వెలిద వెంకటప్ప చారి మండల అధ్యక్షులుగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వెంకటప్పచారి మాటా ్లడుతూ 40 మంది ఆర్ఎంపీలు, పీఎంపీలు రూరల్ మెడికల్ అసోసియేషన్ ముకుమ్మడి రాజీనామా చేసి తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ సంక్షేమ సంఘం జాయిన్ కావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం నాయకులు తన్నీరు సత్యనారాయణ, నడిగూడెం మండలం అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా నాయకులు నాగరాజు లింగయ్య, చంద్రమౌళి శంకర్, బుర్రి శ్రీను, జానీ పాషా, అంజి కత్తి వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌గా ఎంపికైన అరుణ్ సింగ్‌కు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త.**



ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ పలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపికైన అరుణ్ సింగ్‌ను చందుర్తి మండల కేంద్రంలో యువకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల నాయకులు పిట్టల బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం గౌడ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అరుణ్ సింగ్ తండ్రి ముకుంద్ సింగ్ కష్టపడి ఉద్యోగం వచ్చేంత వరకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. యువత అనుకుంటే సాధించలేదంటూ ఏమీ ఉండదని, ప్రతీ ఒక్క యువత ఇలాంటి ఉద్యోగాలు మరెన్నో సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి అజయ్, విజయ్, ఎండి.హైమద్, దేవస్వామి తదితరులున్నారు.

# కాంగ్రెస్ జిల్లా కమిటీ నియామకం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కాంగ్రెస్ జిల్లా కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియమించారు. ఉపాధ్యక్షులుగా నూకల బానయ్య (మంథని), తోట చంద్రయ్య (రామగిరి), మారెల్లి రాజిరెడ్డి (యైటింక్లయిన్‌కాలనీ), గాగిళ్ల తిరుపతి రెడ్డి (ధర్మారం), కట్కూరి సుధాకర్ రెడ్డి (పెద్దపల్లి), ఎండి.మునీర్ (కాల్వ శ్రీరాంపూర్), ప్రధాన కార్యదర్శులుగా జనగామ నర్సింగ రావు (మంథని), సూర సమ్మయ్య (పాలకుర్తి), పాతశెట్టి రవి (పాలకుర్తి), పూదరి సత్తయ్య గౌడ్ (అంతర్గాం), దాసరి సాంబమూర్తి (గోదావరిఖని), బంధం అజయ్ పాల్ రెడ్డి (ధర్మారం), గండు సంజీవ్ (జూలపల్లి), బూతగడ్డల సంపత్ (పెద్దపల్లి), బైరి రవి గౌడ్ (ఓదెల), నాయిని ఓదెలు (గోదావరిఖని), కార్యదర్శులుగా అనుమత సత్యనారాయణ (గోదావరిఖని), మహంకాళి అంజయ్య (వడ్కాపూర్), ఎండి.రహీం (ఎన్టీపీసీ), అరిగె లింగా రెడ్డి (ధర్మారం), ఆర్షనపల్లి వెంకటేశ్వర్ రావు (ఎలిగేడు), మీసా సత్యనారాయణ (సుల్తానాబాద్), అమిరిశెట్టి రావలింగు (సుల్తానాబాద్), కోల నర్సాగౌడ్ (కమాన్‌పూర్), అధికారిక వక్తలుగా ఉరిమెట్ల రాజలింగు (అంతర్గాం), చిలుకల శ్రీనివాస్ (గోదావరిఖని), గోషిక రాజేశం (ఓదెల)లను నియమించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల వారి అంకిత భావం, నిబద్ధత, జిల్లా కాంగ్రెస్ కమిటీ పెద్దపల్లిని బలోపేతం చేస్తుందని, ప్రజలకు సేవ చేయడానికి, ప్రజాస్వామ్య విలువను కాపాడటానికి సమష్టి కృషి దోహద పడుతుందని మక్కాన్‌సింగ్ పేర్కొన్నారు.

# ఎన్నికల కోడ్ తప్పనిసరిగా పాటించాలి

**చందుర్తి, ప్రభాతవార్త.**



ఎన్నికల కోడ్ తప్పనిసరిగా పాటించాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల నియమావళి (కోడ్)పైన చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. గ్రామాల్లోని పార్టీల నాయకుల ప్రచార ఫ్లెక్సీలను, గోడ రాతలను తీసివేయాలని కోరారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎస్ఐ అశోక్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ నిలిపివేయాలని ధర్నా, రాస్తారోకో

*నాగారం 10 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ నిలిపివేయాలని మంగళవారం సూర్యాపేట జనగాం రహదారిపై వివిధ పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి సర్పంచ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంల పంపిణీలో నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కూడు గూడు లేని నిరుపేదలను వదిలేసి ఇండ్లు భూమి ఉన్న వారినే ఎంపిక చేయడం బాధాకరమైన విషయం అన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు.



ఈ కార్యక్రమంలో కొండ మల్లేష్, గైగుల లింగయ్య, వెకంటనర్సు, ఉప్పలయ్య, విజయ్‌ప్రకాష్, వెంకన్న, రాజు, కిరణ్, బద్రి, ఏకస్వామి, అమృతం, ముత్తయ్య, వెంకన్న, లింగస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను మహిళలకు చేరువ చేయడంలో వివోఏల పాత్ర కీలకం

*నేరేడుగుమ్మ 10 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివోఏలు మహిళా సంఘాల సహాయకులుగా పనిచేస్తున్నారు. వివోఏలు గ్రామంలో మహిళలకు క్రమం తప్పకుండా సమావేశాలు, క్రమం తప్పకుండా పొదుపులు చెల్లించే విధంగా క్రమం తప్పకుండా అంతర్గత అప్పులు సంఘాలకు మంజూరు చేయడంలో మహిళా సంఘాల పుస్తకాలు నిర్వహణ చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు చేరువ చేయడంలో వివోఏల పాత్ర చాలా కీలకమైనది. బ్యాంకు లింకేజీ పైన స్వయం సహాయక సంఘాల ఆర్థిక నిర్వహణ విషయంలో సభ్యులందరికి అవగాహన కల్పిస్తారు. కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం పేద కుటుంబాలను గుర్తించి వారు స్వయం సహాయక సంఘాల్లో చేరే విధంగా గుర్తించడంలో వివోఏల పాత్ర కీలకమైంది. తెలంగాణ ప్రభుత్వం వీరిని గుర్తించి 2017 ఏప్రిల్ నుండి 3900 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుంది. దీనికి సంబంధించి 58 జివోను ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. 9 నెలలుగా గౌరవ వేతనం అందక జిల్లాలోని 1100 మంది వివోఏలు తమ కుటుంబాన్ని పోషించలేకపోతున్నామని వాపోతున్నారు. ప్రభుత్వం జనవరి నుండి పెండింగ్ వేతనాలను విడుదల చేసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ



అధికారులు వేతనాలను చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని జిల్లాలోని వివోఏలు వాపోతున్నారు. గ్రామాల్లో ఉంటూ మహిళా సంఘాల సభ్యులకు సహాయకులుగా పనిచేస్తూ పేద మహిళల పట్ల అంకితభావంతో జవాబిదారితనంతో పనిచేస్తున్న మాకు గౌరవ వేతనం విడుదల చేయడంలో జాప్యం చేయడం పట్ల జిల్లాలోని వివోఏలు తీవ్ర అయోమయంలో ఉన్నారని వివోఏ ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఎంపిపికి అభినందనలు తెలిపిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్

*కొండమల్లేపల్లి 10 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి ఆకస్మికంగా పర్యవేక్షణ చేసి బస్టాండ్ పరిసర ప్రాంతమంతా కలియ తిరిగారు. అనంతరం డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ స్థానిక స్థానిక ఎంపిపి దూదిపాల రేశా శ్రీధర్‌రెడ్డి సొంత ఖర్చులతో ఎలక్ట్రిసిటి వైర్, కంట్రోల్ రూమ్, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు, ట్రి సిటింగ్, ఫ్యాసింజర్లు బయట మూత్ర విసర్జన చేయకుండా నర్సరీ, వాటి చుట్టూ ఫెన్సింగ్, పెయింటింగ్ ఇతర వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరమ్మత్తులు చేయించి సదుపాయాలు సమకూర్చిన ఎంపిపి దూదిపాల రేశా శ్రీధర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. అనంతరం వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు వారిని మర్యాదపూర్వకంగా



కలిసి ప్రయాణీకుల సౌకర్యార్థం మంచినీటి వసతిని కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారి వెంట అసిస్టెంట్ ఆర్ఎం మాధవి, హరి, ఆర్టీసీ సిబ్బంది ఖదీర్, సేవా నాయక్, రమేష్ నాయక్, శివ తదితరులు ఉన్నారు.

# ఫోటో గ్రాఫర్ల అభివృద్ధికి కృషిచేస్తా

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

భూదాన్ పోచంపల్లి మండల వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశ అధ్యక్షుడు గుద్దేటి పాండు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటో గ్రాఫర్లకు అందరికి రూ.5లక్షలు ప్రమాద బీమా ప్రభుత్వంచే మంజూరు చేయాలని ఆయన అన్నారు. రోజురోజుకు కెమెరాల ధరలు పెరిగిపోతున్న నేపథనంయలో 36శాతం జిఎస్టితో ఫోటోగ్రాఫర్లు ఉత్తమ కెమెరాలను కొనలేక బ్యాంకుల్లో తెచ్చిన అప్పులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీలు మంజూరు చేసి వారిని బ్రతుకు భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. నిరుపేద ఫోటోగ్రాఫర్ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఏరాపటు చేసిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భోగ



చంద్రశేఖర్, గౌరవ సలహాదారులుగా దోర్నాల మధు, అధ్యక్షుడిగా దోరనాల గణేష్, ఉపాధ్యక్షులుగా సీత శ్రవణ్, చెక్క మల్లేష్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా మక్తాల కృష్ణ గౌడ్, కోశాధికారిగా రవ్వ నవీన్, సహాయ కార్యదర్శిగా దొడ్డమోని వంశీధర్, రాయబండి వెంకటాచారి, కుటుంబ భరోసా ప్రతినిధిగా సుంకరి నరేష్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్ లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, జిల్లా ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి కాడి రాము, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, ఫోటోటెక్ ప్రతినిధి తేజ, స్థానిక ఫోటో గ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# సాయం అందజేసిన ఇంజ నరేష్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఎండి.పోతిలీమ్మ బేగం అనారోగ్యంతో మరణించగా దహన సంస్కారం కోసం మంగళవారం ఇంజ నరేష్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కళ్లెంపాడు వార్డు సభ్యులు, శ్రీరాములు వార్డు సభ్యులు, ఇంజ స్టీవేన్ సోనీ వార్డు సభ్యులు, ఇంజ కృష్ణ, మాజీ ఉప సర్పంచ్, చేర్యాల నాగయ్య, ఇంజ దాస్, కళ్లెం ఆంజనేయులు, ఇంజ బాబు, గడమీది శ్రీను, కాకల్ల స్వామి, చేర్యాల సుగుణ, కాలపల్లి గ్రామశాఖ యూత్ అధ్యక్షులు ఇంజ రాజు, కళ్యెం రాజు గౌడ్, కళ్లెం వెంకటేష్ గౌడ్, కళ్లెం బంటి గౌడ్, కళ్లెం చందు గౌడ్, చేర్యాల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న పెద్దమునిగల్ తుల్జా భవాని జాతర

*నేరేడుగుమ్మ 10 ప్రభాతవార్త*

ఈనెల 22వ తేదిన నేరేడు భూమి మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో తల్జా భవాని ఆలయంలో ఉదయం 8 గంటలకు మేక బలిదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని మరియు అదేరోజు దసరా జాతర ప్రారంభం అవుతుందని ఆలయ పూజారి జీవన్ భగత్ మరియు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కావున భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని తుల్జా భవాని అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని జీవన్ భగత్ ఆలయ పూజారి పేర్కొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

*కొండమల్లేపల్లి 10 ప్రభాతవార్త*

స్థానిక హైదరాబాద్ రోడ్డులో గల 132 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తులు చేస్తున్నందున బుధవారం మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు కొండమల్లేపల్లి మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దేవోజీనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# వాహనాల తనిఖీలు

*కొండమల్లేపల్లి 10 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ నిబంధనల దృష్ట్యా పికెటింగ్ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా స్థానిక సిఐ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కూడా తనిఖీలు చేశారు. తనిఖీలలో ఓ ప్రైవేట్ వాహనంలో ఓ వ్యక్తి వద్ద లక్ష రూపాయలు, మరో వ్యక్తి వద్ద 50 వేల రూపాయలు సీజ్ చేశారు. మొత్తంగా లక్ష 50 వేల రూపాయలు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. తనిఖీలు నిర్వహించిన వారిలో వెంకటేశ్వర్లు, రాము, ముజీబ్ మోబిన్, సైదమ్మ, డ్రైవర్లు గిరి దశరథ తదితరులు ఉన్నారు.

# గొంగిడి నిలయంలో సోషల్ మీడియా సమావేశం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*




యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో సోషల్ మీడియా సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా డీసీసీడీ చైర్మన్ టిఎస్‌సిఏబి వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ కో కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్, ఆత్మకూరు మండల కన్వీనర్ విజయ కుమార్, తుర్కపల్లి కన్వీనర్ శ్రీకాంత్, యాదగిరి గుట్ట కన్వీనర్, గుండాల మల్లారెడ్డి, ఆలేర్ మండల కన్వీనర్ మోరిగడి శ్రీనివాస్, మోటకొండూర్ శ్రీకాంత్ మధు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

### ప్రత్యేక టీంలతో నిరంతరం పర్యవేక్షణ
### మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా 024 మంథని అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ పకడ్బందీగా నిర్వహించటానికి ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మోడల్ కోడ్‌తో పాటు అన్ని ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయటం జరిగిందని మంథని అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. మంగళవారం మంథని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎని ్నకల కమీషన్ సూచనల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. నవంబర్ 3నుండి నామినేషన్ల స్వీకరన ఉంటుందని 10న నామినేషన్ల చివరి తేదీ అని 13న స్క్రూటీని, 15 విత్‌డ్రాలు ఉంటాయిని నవంబర్ 15న సాయంత్రం అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. అదేవిధంగా నవంబర్ 30న పోలింగ్ జరుగుతుందని, డిసెంబర్ 3న కౌంటింగ్ ఉంటుందన్నారు. మంథని అసెంబ్లీ నియోజవర్గం డిస్టిబ్యూషన్ కే ంద్రం, కౌంటింగ్ కేంద్రం రామగిరి మండలంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందని ఆయన తెలిపారు. మంథని నియోజకవర్గంలో మొత్తం 2,30,306 ఓటర్లు ఉన్నారని వీరిలో 1,23,828 మంది మహిళా ఓటర్లు ఉన్నారని, 155 సర్వీసు ఓటర్లు, 20మంది మూడవ రకం జండర్ ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. వ్లీరిలో వికలాంగులు 5,461మంది, 3,015 మంది ఓటర్లు 80సంవత్సరాలు దాటిన వారు ఉన్నారని 7.144 మంది ఓటర్లు 18-20 సంవత్సరాల వయసు వారు ఉన్నారని ఆయన తెలిపారు. వయోవృద్దులు నడవలేని స్థితిలో ఉన్నవారు 12డి ఫారం ప్రకారం ధరఖాస్తు చేసుకుంటే వారికి ఇంటివద్దకే ఈవిఎం తీసుకెళ్లి ఓటు వేయించుకోవటం




జరుగుతుందన్నారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో మోడల్ పోలింగ్ కేంద్రాలు 5, పిడబ్ల్యూడి పోలింగ్ కేంద్రం 1, మహిళా పోలింగ్ కేంద్రాలు 5, యూత్ పోలింగ్ కేంద్రం 1 ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలోని 10 మండలాలకు ఎంపిడివోలు కోడ్ ఆప్ కండక్ట్ ఆఫీసర్లుగా వ్యవహారిస్తారని మంథని మున్సిపల్ పరిధిలో కమీషనర్ వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఏలాంటి మీటింగ్‌లు ర్యాలీలు నిర్వహించాలన్న ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. పార్టీల వారు సువిధ యాప్ ద్వార కూడ అనుమతులు తీసుకోవచ్చునని ఆయన తెలిపారు. మతపరమైన సంస్థల్లో దేవాలయాల్లో, మసీదులో, చర్చిల్లో ఎన్నికల సమావేశాలు ఏర్పాటు చేయరాదన్నారు. ఎన్నికల నియమనిభందనలు పాటించని వారిపైన ఎవరైన 1950 నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేసినా అదేవిదంగా సివిజిల్ యాప్ ద్వార ఫిర్యాదు చేసినా 100నిముషాల్లో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రచారాల ఫ్లెక్సీలలను పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించటం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహాకరించాలని ఆయన కోరారు. ఈ సమావేవంలో డిపివో తూము రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు
### ఎఇపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

ముత్తారం, ప్రభాతవార్త.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో పంట పొలాలకు విద్యుత్ అందించడంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్రంగా పంటలు నష్టపోయే దుస్థితి ముత్తారం మండలంలో చోటు చేసుకుంది. ముత్తారం మండలం మైదంబండ, సర్వారం రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో పొలాలకు నీరు సరిపోక ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. గత పదిహేను రోజులుగా ఇదే సమస్యపై మండల విద్యుత్ ఎఇకి సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎఇని ఫోన్‌లో సమస్యలపై స్పందించాలని రైతులు సంప్రదించగా, ఫోన్ ఎత్తడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ముత్తారం మండలంలో విద్యుత్ శాఖ అధికారులు ఉన్నట్లా... లేనట్లా... ఈ సమస్యను




ఎవ్వరికీ చెప్పుకోవాలో రైతులు గుజ్జుల రవీందర్ రెడ్డి, గంగా వెంకట రెడ్డి, అబ్బు ప్రతాప్ రెడ్డి లబోదిబోమంటున్నారు. చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నందున సకాలంలో విద్యుత్ శాఖ అధికారులు త్రీ ఫేజ్ విద్యుత్‌ను నిరంతరం అందించాలని కోరారు. లేని పక్షంలో మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపడుతామని రైతులు హెచ్చరించారు.

## ఆర్య క్షత్రియ మండల నూతన కార్యవర్గం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల ఆర్య క్షత్రియ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పకెడే గోపాల్, ఉపాధ్యక్షులుగా అమర బండ శ్రీకాంత్, కోశాధికారిగా లింగంపల్లి తిరుపతి, కార్యదర్శిగా రాములు, కార్యవర్గ సభ్యులుగా చిన్న లచ్చారాం, రాజేందర్, శ్రీనివాస్, రాజేందర్, మొకిలి విజేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ మండలలోని ఆర్య క్షత్రియుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.



## గౌడ సంఘం అధ్యక్షులుగా తిరుపతి గౌడ్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ గౌడ సంఘం అధ్యక్షులుగా బొడిగే తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులుగా మల్యాల గణేష్ గౌడ్, కోశాధికారిగా బొడిగే ముత్తయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కత్తి మల్లేశం గౌడ్, బొడిగే శంకరయ్య గౌడ్, విక్కుర్తి ముత్తయ్య గౌడ్, గుర్రం సత్తయ్య గౌడ్, మల్యాల పర్శ రాములు గౌడ్, బొడిగే రవి గౌడ్, బొంబోతుల తిరుపతి గౌడ్, మల్యాల మల్లేశం గౌడ్, బొంబోతుల చిన్న గంగయ్య గౌడ్, బైరగోని బాల లచ్చయ్య గౌడ్, బొడిగే సత్తయ్య గౌడ్, బొంబోతుల గంగాధర్, బొడిగే అనిల్ గౌడ్ ఎన్నికయ్యారు.

# మంథని వార్త



## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

మంథని - ప్రభాతవార్త



మంథని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మంథని నుండి కాటారం వెళ్లే దారిలోని నాగెపల్లి క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం రూట్‌వాచ్ చేస్తుండగా ద్విచక్రవాహనంపైన అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. అడ్వాలపల్లి గ్రామానికి చెందిన బానోత్ మోహన్ నాయక్, బానోతు దేవిలను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిని మంథని తాహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైస సాయిరాం, సిబ్బంది శ్రీనివాస్, హరీష్ నిరంజన్ పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## రామగుండంలో ఫ్లెక్సీల తొలగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు జరుగుతుంది.. ఈ రోజు వరకు పట్టణం మాత్రమే కాకుండా మొత్తం నియోజక వర్గం పూర్తి స్థాయిలో ఎటూ చూసిన ఎన్నికల ప్రచారం విపరీతంగా కనిపించింది. అన్ని ముఖ్య జంక్షన్‌లలో ఎటూ చూసిన పెద్ద పెద్ద హోర్డింగ్‌లు, పెద్ద పెద్ద ఫ్లెక్సీలు విపరీతంగా కనిపించాయి. అయితే ఇందులో ఈ రోజు ఏ ఒక్కటి కూడా కనిపించకుండా చేశారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారికి గోదావరిఖని ప్రాంతంలోని ఫ్లెక్సీల గురించి పెద్ద మొత్తంలో ఫిర్యాదు పోయినట్లు సమాచారం. ఫిర్యాదులకు స్పందించిన అధికారులు సిబ్బంది సహకారంతో పట్టణంలో ఒక్క ప్రచార సాధనం లేకుండా చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## కౌన్సెలర్ గోలి మహేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణానికి చెందిన 27వ వార్డు కౌన్సెలర్ గోలి మహేష్ తండ్రి శంకరయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం ఉదయం అకాల మరణం పొందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు, మహేష్ ఇంటికి వెళ్లి శంకరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చాడు. కుటుంబ పెద్దను కొల్పోవడం చాలా బాధాకరమని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట రూరల్ ఎంపిపి బండ మల్లేశం యాదవ్, సెస్ మాజీ డైరెక్టర్ రామ తీర్థపు రాజు, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, ఇప్పపూల అజయ్ తదితరులున్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిపేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**- సోషల్ మీడియపై ప్రత్యేక నిఘా - జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌తో కలిసి మోడల్ కోడ్ ఆప్ కండక్ట్‌పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహలకు అధికారులు సమాదానాలు ఇచ్చారు. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, 10 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 15న నామినేషన్ల ఉపసంహరణక చివరి తేదని తెలిపారు. 30న ఎన్నికల పోలింగ్ జరుగుతుందని డిసెంబర్ 3న ఎన్నికల పలితాల లెక్కింపు ఉంటుందన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఎవరు ఆందోళన చెందవద్దని నామినేషన్ల స్వీకరణకు పది రోజుల ముందు వరకు ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తుది ఓటరు జాబితాలో ఎవరిదైన ఓటు హక్కు లేకపోతే సంబందిత బూత్ లెవల్ ఎలక్టోరోల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పెర్కోన్నారు. సి విజల్, 1950 నెంబర్, ఎన్జీఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదులను సత్వర స్పందన అందిస్తామని తెలిపారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద సువిధ కేంద్రం ఉంటుందని ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఎన్నికల ప్రచారాలకు, ర్యాలీలకు, బహిరంగసభలు, తదితర వాటికి అనుమతి తీసుకోవచ్చని తెలిపారు. వీటి అనుమతి కోసం 48 గంటల ముందగానే దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని తెలిపారు. సంబందిత రిటర్నింగ్ అధికారులు కూడ తమ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ పెట్టాలని అన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రబావితం చేసేవిదంగా, ప్రలోభపెట్టే విదంగా చేస్తే సీ విజిల్ అప్లికేషన్‌లో కంప్లైంట్ చేయవచ్చని, 100 నిమిషాల్లో ఆ ఫిర్యాదును పరిశీలించి పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. పస్ట్ లెవల్ చెకప్‌కు ఉపయోగించిన ఈవిఎం మెషీన్‌ల జాబితా, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ర్యాండమైజేషన్ అయ్యే ఈవిఎంల జాబితా ప్రతినిధులకు సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిపేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. సామాజిక మాద్యమాల్లో ప్రజలను ప్రలోభపెట్టే విదంగా, ప్రభావితం చేసే విదంగా పోస్టులు పెట్టకూడదని, అలా చేస్తే సంబందిత వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్‌లపై కూడ చర్యలు తీసుకుంటామని తెలిపారు. యంత్రాంగం సోషల్ మీడియా మీద ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో తాత్కాలికంగా పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటే ముందుగా అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఏవైనా ఫిర్యాదులుంటే ఆన్‌లైన్‌లో లేదా నేరుగా కార్యాలయంలో ఇవ్వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓలు ఆనంద్ కుమార్, మదుసూదన్, సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**- రాజకీయ సమావేశాలు, ఆలయాలు, మసీదు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదు**

**- సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి**

**- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, డిసిపి వైభవ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, ఎంసిసి అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి ఎన్నికలలో పాల్గొనేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రవేశ పెట్టిందని, దీనిని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహ కలిగి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారికి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలకు వారికి కేటాయించిన విధులు, నియమ, నిబంధనలు, ఎన్నికల కమీషన్ మార్గ దర్శకాలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘటనపై మనకు ప్రజల నుంచి 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు వస్తాయని, వాటికి నిర్దేశిత సమయంలో వెంటనే స్పందించాలని అన్నారు. సి విజిల్ యాప్‌లో లైవ్ వీడియో ఆప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువు లోపు, అధికారులు క్షేత్ర స్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సి విజిల్ యాప్‌లో లైవ్ రికార్డింగ్ మాత్రమే చేయవచ్చని, ఆ వీడియో లోకేషన్‌తో సహా మనకు సమాచారం అందుతుందని, 100 నిమిషాల వ్యవధిలో ఎన్నికల బృందాలు చర్యలు తీసుకోవాలని, మనం తీసుకున్న చర్యల వివరాలను మళ్లీ సివిజిల్ యాప్‌లో వీడియో తీసి అప్లోడ్ చేయాలని తెలిపారు. సివిజిల్ యాప్ వినియోగంపై ప్రజలలో విస్తృతంగా అవగాహన పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునే అలవకాశం ఉంటుందని, వీటిపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణపై ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు సంపూర్ణంగా తెలుసుకోవాలని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే మనమంతా భారత ఎన్నికల కమీషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ప్రతీ అంశానికి సంబంధించి స్టాండర్డ్ ప్రొసిజర్ పట్ల అవగాహన కల్పించుకొని, దానికి తగిన విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్ల గురించి ఉన్నతాధికారులు తమ అనుభవాలను వివరిస్తూ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, మధుమోహన్, ఎసిపిలు ఎడ్ల మహేష్, శ్రీనివాస రావు, జడ్పి సీఈవో శ్రీనివాస్, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలలో మద్యం డబ్బు సరఫరా కాకుండా పటిష్ఠ నిఘా

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - పెద్దమ్మ చెక్‌పోస్టు తనిఖీ**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి మద్యం, డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం రాత్రి గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టును ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన 5 చెక్‌పోస్టుల వద్ద వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణాను అడ్డుకట్ట వేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలకు పాటించాలని సూచించారు. తనీఖీల్లో సరైన ఆధారాలు లేకుండా రూ. 50వేల కంటే ఎక్కవ నగదు తీసుకేళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల ఇతర అవసరాలకు డబ్బులను తీసుకేళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకేళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ వెంట ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై మహేష్‌లతో పాలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చెక్‌పోస్టు వద్ద దారిన వెళ్లే వాహనాలను పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు.



# ఎన్నికల విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి**





కరీంనగర్ ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా జరగడానికి ఏర్పాటు చేసిన వివిధ బృందాల సభ్యులు ఎన్నికల నిధులపై స్పష్టమైన అవగాహనను కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.గోపి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఎంసీసీ, ఎఫ్ఎస్‌టి, ఎస్‌టిటి, సీ విజిల్, వీడియో సర్వైలైన్ బృందాలకు విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి కోడ్ ముగిసే వరకు ఎన్నికల సంఘం ఆదేశాలను స్పష్టంగా పాటించాలని సూచించారు. ఎక్కడ ఏ సంఘటన జరిగిన వాటిపై వెంటనే స్పందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్లెక్సీలు, గోడపత్రాలు, వాల్ రైటింగ్‌లను తొలగించాలని అన్నారు. సీ విజిల్ యాప్‌లను ప్రతి ఒక్కరు రిజిష్టర్ చేసుకొని వాటి ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాల్సి ఉంటుందని తెలిపారు. వివిధ టీంలలో నియమించిన వారందరూ ఐడీ కార్డులను జారీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా వాహనాలను కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు. ఇంటిగ్రెటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరు కూడా 50వేలకు పైబడి నగదుతో ప్రయాణం చేయకూడదని, ఎవరైన నగదుతో ప్రయాణం చేస్తూ పట్టుబడితే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని, నగదుతో ప్రయాణం చేసే క్రమంలో సాధారణ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లాలో ముగ్గురు సభ్యులతో కూడిన స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారు నగదు రవాణాకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటారని, ఒకవేల ఆ డబ్బుపై ఎటువంటి ఆక్షేపణలు లేనట్లయితే 7 రోజులలో తిరిగి ఇచ్చివేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైన పొలిటికల్ సమావేశం జరిగినట్లయితే దానిని వీడియో రికార్డు చేయించి దానిని పొలిటికల్ పార్టీ ఖర్చుగా భావించి నమోదు చేయాల్సి ఉంటుందని, సమస్యాత్మక ప్రాంతాలలో తనిఖీని చేయడం ఇబ్బందులు కలిగే సందర్భాలలో పై అధికారులు దృష్టికి తీసుకువచ్చినట్లయితే బందోబస్తును సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఎరోజు కారోజు సంబంధిత బృందాలు నివేదికలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు కే.మహేశ్వర్, రాజు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేణికుంట చెక్‌పోస్టును పరిశీలించిన సీపీ

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ఎన్నికల్లో అక్రమ డబ్బు ,మద్యం రవాణాను అరికట్టేందుకు మండలంలోని రేణికుంట టోల్‌ప్లాజా సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును కరీంనగర్ సీపీ ఎల్ సుబ్బారాయుడు మంగళవారం పరిశీలించారు.అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మానకొండూర్ నియోజకవర్గ పరిదిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టు ఏర్పాటు చేయగా..ఎల్ యం డీ ఎస్సై ప్రమోద్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తనిఖీల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు.ఎన్నికల నిబందనలు పాటించాలని తెలిపారు..డబ్బు మద్యం,మత్తు పదార్దాలు ,ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటివి తరలించినా సీజ్ చేయాలని ఆదేశించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ముత్తారం జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులతో మాట్లాడిన డిఐఇఓ**

**ముత్తారం, ప్రభాతవార్త** ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఇఓ (జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి) డి.కల్పన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలకు రెగ్యూలర్‌గా వస్తున్నారా... లేదా... ఆరా తీశారు. క్రమశిక్షణ ఉంటూ చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాలలో కల్పిస్తున్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని వారికి తెలిపారు. అధ్యాపకులతో మాట్లాడుతూ వారు పూర్తి చేసిన సిలబస్‌పై అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌కె.లాయక్ అలీ, అధ్యాపక బృందం ఉన్నారు.

